27-2Pg1exHMNWJQEBVGT.qxd:27-2Pg1exHMNWJQEBVGT.qxd 27/02/24 12:32 AM Page 1

వారం
గత వారం రోజుల్లో విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఇడి విచారణకు కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా

ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత

అనంతపురం fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 27 పేజీలు: 08+4 వెల: 6.50



## 'వికసిత భారత్' కేంద్రం లక్ష్యం: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** దేశంలోని అతిపెద్ద టెక్స్‌టైల్స్ 2024 ఈవెంట్‌ను ఢిల్లీలోని భారత మండపం వేదికగా ప్రధాని నరేంద్రమోడీ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 100 దేశాలనుంచి మూడు వేలమందికిపైగా ఎగ్జిబిటర్లు, కొను గోలుదారులు, 40వేలమంది వాణిజ్యసందర్శకులు హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ టెక్స్‌టైల్స్ రంగం భవిష్యత్తులో దేశ అభివృద్ధికి కీలకంగా మారనుంద న్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్ల పూర్తవుతుంది. అప్పటికి భారత్ అభివృద్ధిలో టెక్స్ టైల్స్‌రంగం కీలకపాత్ర పోషించనుంది. ఈ లక్ష్యాన్ని చేరుకునేం దుకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిం చేందుకు సిద్ధంగా ఉంది. 2014 భారత టెక్స్‌టైల్స్ మార్కెట్ విలువ రూ.7 లక్షల కోట్లకంటే తక్కువగా ఉంది. ప్రస్తుతం అది రూ.12 లక్షల కోట్లకు చేరుకుంది. మరి కొన్నేళ్లలో దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని కేంద్రం సంకల్పించింది అని మోడీపేర్కొన్నారు. వికసిత్‌భారత్‌కు పేదలు,రైతులు, యువత, మహిళలు ముఖ్యస్తంభాలని, వీరితో భారత్ టెక్స్ టైల్స్‌రంగం ముడిపడి ఉందన్నారు. అందువల్ల ఈ కార్య క్రమం మనందరికి ఎంతో ముఖ్యమైందన్నారు. తాను ఎలాంటి సమాజాన్ని చూడా లనుకుంటున్నానో ప్రధాని వెల్లడించారు. ప్రభుత్వం జోక్యం తక్కువగా ఉన్న సమాజాన్ని సృష్టించడమే తన లక్ష్యమని తెలిపారు. ఇది ప్రజల శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగాపనిచేస్తుం దన్నారు. అందుకు పదేళ్లగా పోరాడుతు న్నానని, రానున్న అయిదేళ్లలో ఈజోక్యాన్ని పూర్తిగా తగ్గిస్తానని హామీ ఇచ్చారు.

## సురభిని మించిన 'జగన్నా'టకం

- రాష్ట్రాన్ని రాక్షస పాలననుంచి విడిపిద్దాం
- వైఎస్సార్సీ పాలనలో నేనుకూడా బాధితుడినే
- ఎర్రన్నాయుడు ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ
- 'రా.. కదాలిరా' బహిరంగసభలో చంద్రబాబు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించేందుకు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. సిఎం జగన్ ఆడుతున్న నాటకం సురభి నాటకాన్ని మించిపోయిందని ఆయన ఆక్షేపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన రా..కదలిరా.. సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్ పైనా, వైఎస్సార్సీ పాలనపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు సంధిం చారు. జగన్ అరాచక పాలనకు స్వస్తి చెబుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎర్రన్నాయుడిని ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, బిసిల నేతగా చంద్రబాబు అభివర్ణించారు. వైఎస్సార్సీ పాలనలో అందరితోపాటు తానుకూడా బాధితుడినేనని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావుల అరెస్టులను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. రాష్ట్ర విభజన కంటే జగన్ విధ్వంసక పాలనలో రాష్ట్రం మరింత నష్టపోయిందని విమర్శించారు.

త్వరలో రాజకీయ తుఫాన్ రాబోతోందని, జగన్ పని అయిపోయిందని, మార్పు మొదలైందని చెబుతూ 2024లో గెలుపు టిడిపి-జనసేన కూటమిదేనని ధీమా వ్యక్తంచేశారు. సంక్షేమం పేరుతో జగన్ పదిరూపాయలు ఇచ్చి వంద రూపా యలు దోచేస్తున్నాడని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 35 యేళ్ల వెనక్కి వెళ్లిపోయిందని విమర్శించారు. మళ్లీ తగుదునమ్మా అంటూ కోడి కత్తి కమలాసన్ జగన్ కొత్త నాటకానికి తెర తీశాడని ఎద్దేవా చేశారు. జగన్‌ని కలియుగ భస్మాసురుడిగా చంద్రబాబు ఈ సందర్భంగా అభివర్ణించారు. జగన్ ఆడుతున్న నాటకం ముందు సురభి నాటకం కూడా పనికి రాదని అపహాస్యం చేశారు. జగన్ పాలనలో తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జ్జీలు పెరిగాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో

>>2





సోమవారం శ్రీకాకుళంలో జరిగిన 'రా.. కదలి రా' సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు. సభకు హాజరైన జనం





సోమవారం కుప్పం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం వైఎస్ జగన్, హాజరైన జనం

## ప్రజలకూ బాబు వెన్నుపోటు

### వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు

### కుప్పం బహిరంగసభలో సిఎం జగన్

### కృష్ణాజలాలకు పూజచేసి విడుదల చేసిన సిఎం

**కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల్ని తాను గుండెల్లో పెట్టుకుని మంచి చేస్తున్నానని, కులమతాలు, ప్రాంతాలు, పార్టీలు చూడక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కుప్పం నియోజకవర్గం రాజుపేటలో కృష్ణాజలాలకు పూజలుచేసి నీటిని విడుదల చేశారు. అలాగే పాలారు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈసంద ర్భంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లిలో జరిగిన బహిరంగసభలో సిఎం జగన్ ప్రజలను ద్దేశించి ప్రస ంగించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై నిప్పులు చెరిగారు. పేదలకు మంచి చేయని చంద్రబాబు రాష్ట్రానికి సిఎంగా, శాసన భ్యుడిగా అర్హుడా?అని ప్రశ్నించారు. వంచన, మోసం, కుట్ర, వెను న్నపోటు చంద్రబాబు మార్క్ రాజకీయాలు అని విమర్శించారు. ప్రజలకు మేలు చేసి ఉంటే చంద్రబాబుకు పొత్తులు ఎందుకని ప్రశ్నిస్తే సమాధానం ఉండదన్నారు. 75 ఏళ్ల వయ సులో నలుగురితో పొత్తుతో ఎన్నికల్లో దిగారని 14 ఏళ్లు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఫలానా మంచి చేశానని చెప్పగలరా?అని ప్రశ్ నించారు. దత్తపుత్రుడితో తలుపులు బిగించి

>>2

## పత్తిపాడు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### నలుగురు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నలుగురు అక్కడ కక్కడే మృతి చెందారు. ప్రత్తిపాడు జాతీయ రహ దారిని ఆనుకుని ఉన్న పాదాలమ్మ గుడి వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశా నుంచి బాపట్ల జిల్లా ఉల్లికురవ మండలం నక్కబొక్కలపాడు వెళ్తున్న రెండు లారీలలో ఒక లారీకి టైర్ పంచర్ అయ్యింది. దీంతో రెండు లారీలను డ్రైవర్లు రోడ్డు ప్రక్కన ఆపి టైర్‌ను మారుస్తుండగా విశాఖపట్నం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న ఎపిఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సువారిపై నుంచి దూసుకుపో వడంతో ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతులు పేర్లు దాసరి కిషోర్, దాసరి ప్రసాద్, నాగయ్య, గుర్తించారు. అలాగే పాదా లమ్మ తల్లి గుడి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న విడిది లోవరాజును ఢీకొట్టింది. దీంతో లోవరాజు కూడా అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మొత్తం నలుగురు అక్కడి కక్కడే మృతి చెందారు. మృతదేహాలు సైతం నుజ్జు నుజ్జు అయ్యాయి. దీంతో రెక్కాడితే గాని డొక్కాడని ఆ నలుగురు జీవితాలు తెల్లవారక ముందే వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.





సోమవారం కొత్తూరులో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల. హాజరైన జనసందోహం

## పేదలకు ప్రతినెల 5 వేలు

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇస్తామని పార్టీ అధ్యక్షుడు ఖర్గే హామీ

### సభలో జగన్, చంద్రబాబుపై నిప్పులు చెరిగిన షర్మిల

### సభకు కాంగ్రెస్‌తోపాటు వామపక్ష నేతలు హాజరు

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడి అకౌంట్‌లో నెలకు 5వేలు వేస్తామని ఈ విధంగా సంవత్సరానికి 60వేలు వేసి ఆయా పేద కుటుంబాలను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ తరుపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. ఈ ప్రకటనకు సభలోని జనాల నుంచి మంచి స్పందన లభించింది. వేదికపై నున్న నాయకులు చేతులు ఊపుతూ ప్రజలకు అభివాదం చేయగా ప్రజల నుంచికూడా మంచి స్పందన లభించింది. అనంతపురం లోని కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఎత్తున జనం విచ్చేశారు. కాంగ్రెస్‌తోపాటు సిపిఐ, సిపిఎం పార్టీల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. సభలో కాంగ్రెస్ జెండాలతోపాటు సిపిఐ, సిపిఎం జెండాలుకూడా రెపరెపలాడాయి. బహిరంగసభ జరిగిన ప్రాంగణంలో అనంతపురంలోని వివిధ కూడళ్లలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధినేత వైఎస్.షర్మిల ఫ్లెక్సీలు ఎక్కడ చూసినా కనిపించాయి. ఈ సభ

>>2

## టిడిపిలోకి పార్థసారథి

### ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైఎస్సార్సీకి బిగ్‌షాక్

### మరికొందరు కూడా టిడిపిలో చేరిక



సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరిన పెనమలూరు ఎంఎల్ఎ పార్థసారథి

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సారీకి రాజీనామా చేసిన మాజీమంత్రి కొలుసు పార్థసారథి సోమవారం అధికారికంగా తెలుగు దేశంలో చేరారు. విజయవాడలో టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు.ఇప్పటికే టిడిపి కొలుసు పార్ధసారధికి నూజివీడు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించింది.అధికారిగా ఆ నియోజకవర్గ అభ్య ర్ధిగా ప్రకటించింది.ఆయన మాత్రం నేడు టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విజన్ భావితరాలకు ఎంతో అవసర మన్నారు."బీసీ,ఎస్సీ,ఎస్టీలకు వైకాంగ్రెస్ పార్టీలో ఏ మాత్రం ప్రాధాన్యత లేదు.బలహీన వర్గాలకు వైకాంగ్రెస్ పార్టీలో అన్ని అవమానాలే అన్నారు. ఎవరి పెత్తనంపైనో ఆధారపడాల్సి వస్తే, ఆత్మాభి మానం మాత్రం చంపుకోలేమన్నారు.నూజివీడులో అందరితో కలిసి వెళ్తూ తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తానన్నారు, పార్ధసారధితో

>>2

రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్! 2లో

## 'అమృత్‌భారత్'తో 553 స్టేషన్ల ఆధునీకరణ

### -ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** నవీన భారతావని కన్న కలలు సాకారంచేసేందుకు పగలనక రాత్రనక కృషి జరుగుతోందని ప్రధానిమోడీ అన్నారు. సోమ వారం సుమారు రెండువేలకుపైగా రైల్వే మౌలిక వనరులప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ 41వేల కోట్లు రూపాయ లని మోడీ పేర్కొన్నారు. మూడో విడత తమ ప్రభుత్వం జూన్‌నుంచి ప్రారంభం అవుతుందని, అందుకు తగినట్లుగానే మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టు లతోముందుకు వస్తామన్నారు. అమృత్ భారత్ రైల్వేస్టేషన్లతో స్థానిక సంస్కృతి, చేతివృత్తులకు కూడా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. రైల్వేలకు ఆర్థికనష్టం అనేది సర్వసాధారణంగా గతంలోభావించారని, ఇపుడు ఈ జాతీయ రవాణా వ్యవస్థ పరివర్తనం దిశగా ముందుకుపోతున్నదని మోడీ పేర్కొన్నారు. భారతీయ యువత కలలను సాకారంచేయడమే తన ప్రధాన పరిష్కార లక్ష్యమన్నారు. గతంలో ప్రభుత్వ నిధులు లూట చేసారని, తన హయాంలో ప్రభుత్వ ప్రతిపైసా కూడా రైల్వే సేవల ఆధునీకరణ, అభివృద్ధికే వినియోగించామన్నారు. మొత్తం 27 రాష్ట్రాల్లోని 300 జిల్లాల్లో 554 రైల్వేస్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నామని, ఉత్తరప్రదేశ్‌లోని గోమ్‌తీ నగర్ రైల్వే స్టేషన్ ఇప్పటికే ప్రారంభించామన్నారు. అలాగే రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్‌బ్రిడ్జిలు భారతీయ రైల్వేల్లో 1500కుపైగా నిర్మించామని మోడీ చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం జూన్‌నుంచి మళ్లీ పాలనపగ్గాలుచేపడుతుందని, రైల్వేల్లో జరిగిన వేగవంతమైన అభివృద్ధిని మళ్లీ దేశప్రజలంతా చూస్తారని మోడీ అన్నారు. గడచిన పదేళ్లలో నవీనభారతావని నిర్మాణం జరిగిందని, వికసిత్‌భారత్‌తో యువత కలలు అన్నీ సాకారం చేసే విధంగా కృషిచేస్తానని ఇది మోడీ ఇస్తున్న హామీ అన్నారు. అమృత్‌భారత్ స్టేషన్ స్కీం కింద దేశంలోని 553 స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఈప్రాజెక్టులవల్ల ప్రజలకు సులభ తర జీవనశైలి ఏర్పడుతుందని మోడీ స్పష్టంచేసారు.

## కడప రెడ్ల పెత్తనమేంటి?

### -మంత్రి ధర్మాన



**శ్రీకా కుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి ధర్మాన ప్రసాద రావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో డైరెక్ట్‌గా కాకపోయినా ఇన్ డైరెక్ట్‌గా సెటైర్లు వేస్తున్న ఆయన ఈసారి ఏకంగా కడప రెడ్ల మీద విమర్శలు, ఆరోపణలు సంధించారు. శ్రీకాకుళం జిల్లాలో భూములు కొంటామంటూ కడప రెడ్లు అంటున్నారని, ఎవడు రమ్మన్నాడని ప్రశ్నించారు. అంతేకాకుండా.. శ్రీకాకుళం జిల్లా అంటే మీ అబ్బ సొత్తా అని కూడా నిలదీశారు.. ఇక్కడ భూములు కొనడం ద్వారా జిల్లా ప్రజలపై అజమాయిషీ చేద్దామని అనుకుంటు న్నారని, కడప రెడ్ల తీరు జిల్లా ప్రజలను అవమా నించేదిగా ఉందని వ్యాఖ్యానిం చారు. వాళ్లెవరో కూడా తనకు తెలియ

>>2



సోమవారం తిరుమలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశం దృశ్యం

## శ్రీవారి ఆలయ నిర్మాణానికి టిటిడి సలహాలు

### రూ. 3.72 కోట్లతో 5 భాషల్లో భగవద్గీత

### జమ్ము ఆలయంలో ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎలు పెంపు

### టిటిడి పాలక మండలి కీలక నిర్ణయాలు

## కొలంబోలో తిరుమలేశుడు

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయడంలో భాగంగా, శ్రీలంక దేశంలోని కొలంబో సమీ పంలో దేవదేవుడి ఆలయ నిర్మాణానికి టిటిడి సూచనలు సలహాలు ఇవ్వాలని నిర్ణయించింది. అక్కడ ఆలయ నిర్మాణానికి కొలంబోలోని మయూరపతి భద్రకాళి అమ్మన్ ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు సుందరలింగం పుట్టాలం జిల్లాలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించేందుకు సుముఖత చూపారన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు మాత్రమే తిరుమల తిరుపతి దేవ స్థానం అధికారులు ఇస్తారన్నారు. అలాగే శ్రీలంకలో త్వరలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించారు. బాలబాలికల్లో ధార్మిక,నైతిక విలువలు పెంపొందించడంలో భాగంగా సులభశైలిలో రూపొందించిన భగవద్గీతను తెలుగు,తమిళం, కన్నడ,హిందీ,ఆంగ్ల భాషల్లో 98లక్షలు కాపీలు ముద్రించేందుకు 3.72కోట్లు రూపాయలు మంజూరుకు ఆమోదించారు.

జమ్మూలో తిరుమల తిరుపతిదేవస్థానం నిర్మించిన శ్రీవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రస్తుతం మంజూరుచేస్తున్న ఇంటి అద్దె అలవెన్స్‌ను (హెచ్‌ఆర్‌ఎ)కొంత పెంచేందుకు ఆమోదం.తిరుమలలో ఎస్వీ నిత్యాన్నప్రసాద విభాగంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సేవలందించేందుకు అవసరమైన సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకోసం అనుమతికోరుతూ ప్రభుత్వానికి ప్రతిపా

>>2

వార్త

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

-గురునానక్

# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదే పదే మాటలు చెప్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువులధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌ల్లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధరమరో నగరంలో ఉండడం లేదు. ఇలా ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళలోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటినుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈవిషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధరఇప్పించి వినియోగదారులకు సరైన ధర లకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారం వైపు ప్రయత్నాలు చేయడంలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిటశాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచేత తిరస్కరించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపిక పైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాలనుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందుకే ధరలెప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో? ఎందుకు అలా జరుగుతున్నదో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈసారి వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండింది. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం గతంలో ఎన్నడూ లేనంతగా కిలో రూ.70ల వరకు చేరుకున్నది. పధ్నాలుగు శాతంనుంచి పద్దెనిమిది శాతంవరకు పెరిగినట్లు అధికారవర్గాలేఅంగీకరిస్తున్నాయి. భారత్ 2018-22మధ్య ప్రపంచంలోనే అతిపెద్దబియ్యం ఎగుమతిదారుగా గుర్తింపు పొందింది. వాతావరణ పరిస్థితులు, దిగుబడులు, దేశంలో ధరలనియంత్రణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని బాస్మతీయేతర, నూకల బియ్యం ఎగుమతులపై కేంద్రం నిషేధంవిధించింది. సరఫరాలు తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగాబియ్యం ధరలు ఏడుశాతం మేరకు ఎగబాకాయి. అంతర్జాతీయ ధాన్యమండలి లెక్కలప్రకారం థాయిలాండ్‌లో 33శాతం, వియత్నాంలో 44శాతం పెరిగాయి. భారత్ నిషేధం విధించడంవల్ల ప్రపంచ మార్కెట్లోబియ్యం సరఫరాలో దాదాపు కోటిన్నర మెట్రిక్ టన్నుల కొరత ఏర్పడింది. ఆయా దేశాల్లో బియ్యం ధర పెరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ సమృద్ధిగా పంటలదిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతు బట్టడం లేదు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. సమస్య లను ఇలానే నిర్లక్ష్యంచేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.



సిసిరో

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# రైతు సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాలి

**రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు.**



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఇప్పటికి దరిదాపు 58 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారంటే భారతదేశంలో వ్యవసాయ రంగమే జీవనాధార రంగంగా కొనసాగుతుందని చెప్పాలి. దశాబ్దాలుగా వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. కానీ దేశంలో 142 కోట్ల జనాభాకి ఆహారం అందిస్తున్న వ్యవసాయ రంగానికి రైతుకిమాత్రం ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలువలేకపోయాయి. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయడానికి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ముందుకు రానినేపథ్యంలో రైతులు తమ సమస్యల పరిష్కారంకోసం ఉద్యమబాట పట్టారు. రైతునుభూమి నుండి దూరం చూసే చట్టాలు, భూమిపై హక్కు కోల్పోయే చట్టాలు, వ్యవసాయం కార్పొరేటీకరణ చేసే విధానాలకు వ్యతిరేకంగా తమసమస్యల పరిష్కారంకోసంరైతులు 2020 లో ఉద్యమ బాటపట్టారు. ఆ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మరొకసారి రైతాంగం ఉద్యమబాట పట్టారు. 2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడుసాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. దరిదాపు 16 నెలలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 32 రైతు సంఘాలు మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించారు. ఆ ఉద్యమంలో దరిదాపు 750మందికిపైగా రైతులు మరణించినా సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనకకు తీసుకునే వరకు మొక్కవోని దీక్షతో రైతులు ఉద్యమించి విజయం సాధించారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటానికి దిగివచ్చిన ప్రభుత్వం సాగుచట్టాలను వెనకకు తీసుకోవటమే కాదు సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ కూడా చెప్పారు. వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని చెబుతూ కనీస మద్దతు ధరలకి (ఎంఎస్‌పి)చట్టబద్ధత కల్పించే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి అధికారులు రైతులతో ఒక ఉన్నతస్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేస్తామనే హామీ ఇచ్చారు. 2021లో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మరోసారి రైతులు ఉద్యమ బాటపట్టారు. రైతు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సర్వన్ సింగ్ పందేర్ జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నేతృత్వంలోని సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర) కిసాన్ మజ్దూర్ మోర్చాలు ప్రభుత్వం ముందు పది డిమాండ్లను పెడుతూ ఢిల్లీ చలో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఢిల్లీలోకి ప్రవేశించడానికి వేలాది మంది రైతులు పంజాబ్ హర్యానా సరిహద్దులైన శంభుఖనోరి వద్ద మొహరించి తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్నారు. ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, 2020 విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేయాలని, రైతుకి రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, 2021 ఉద్యమ సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిరసనలలో మరణించిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని, లాఖీంపుర్ ఖేరి ఘటన బాధితులకు న్యాయం చేయాలని, భారత్ డబ్ల్యుటిఓ నుండి వైదొలగాలని, వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచి దేశీయ రైతులను కాపాడాలని, సంవత్సరానికి ఉపాధి హామీ పనులను 200 రోజులు కల్పిస్తూ రోజుకి 700రూపాయల వేతనం చెల్లించాలనే ప్రధానమైన డిమాండ్లను రైతు ఉద్యమ నేతలు ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల డిమాండ్లపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా పియూష్ గోయల్ నిత్యానంద రాయ్ మంత్రుల



బృందానికి రైతు సంఘాలకు మధ్య నాలుగు దఫాలుగా చర్చలు జరిగినా ఒక అంగీకారానికి రాలేకపోయినారు. ఎంఎస్‌పి విషయంలో ఐదుసంవత్సరాలపాటు ప్రభుత్వఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకి పంటలు కొనుగోలు చేస్తామని పంటల వైవిధ్యం, వ్యవసాయ వ్యర్థాలు లాంటి అంశాలపై ప్రభుత్వ ప్రతిపాదనలు అంగీకారయోగ్యంగా లేవని రైతు సంఘాలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. రైతు సంఘాలు ప్రభుత్వం ముందు ఉంచినా అనేక డిమాండ్లు సహేతుకమైనవి నిర్మాణాత్మకమైనవి, కనీస మద్దతుధరలు, రైతు రుణమాఫీ, కేసుల ఎత్తివేత, ఉద్యమ సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు లాంటి డిమాండులు అసాధ్యమేమికాదు. రైతుల ప్రధాన డిమాండ్ అయిన 23 పంటలకు ఇస్తున్న కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం వలన ఇరవైఒక్క వేల కోట్ల రూపాయల ఆర్థికభారం పడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించే విషయాన్ని ఆర్థికభారం కోణం నుండి కాకుండా రైతులకు రక్షణ కల్పించేకోణంలో చూడాలి. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలమాఫీ చేసిన విధంగానే దేశవ్యాప్తంగా ఉన్న రైతురుణాలను మాఫీ చేయడంతోపాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సహాయాన్ని ఆరువేల రూపాయల నుండి పదివేల రూపాయలకు పెంచడం ద్వారా రైతులకు కొంత మేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లు అవుతుంది. ఎం.ఎస్.పి.కి చట్టబద్ధత కల్పించిన తర్వాతపంటల వైవిధ్యం విషయంలో ప్రభుత్వం రైతులను ఒప్పించాలి. పప్పుధాన్యాలు, నూనెగింజలు మొక్కజొన్న పత్తిలాంటి పంటలు పండించడం వలన రైతుల ఆదాయం పెరగటమేకాదు. దేశంఈ ఉత్పత్తుల దిగుమతులపై కూడా ఆధారపడటం తగ్గిపోతుంది. కాబట్టి ఈ పంటలు పండించే విధంగా ప్రభుత్వమే రైతులను ప్రోత్సహించాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ డబ్ల్యుటిఓ నుండి బయటకు రావాలి. దిగుమతి సుంకాలను పెంచాలి. విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలిలాంటి డిమాండ్ల విషయంలో రైతులు కూడా ఒక మెట్టు దిగాలి. ఈ హామీల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి. వివిధసందర్భాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం, కానీ మేము కొత్తగా ప్రభుత్వం ముందు ఏ డిమాండ్లు పెట్టడం లేదని రైతు సంఘాలు వాదిస్తున్నాయి. రైతు సంఘాల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. రైతు సంఘాలు కూడా దేశవిస్తృత ప్రయోజనాల దృష్ట్యా పట్టువిడుపులతో వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరొకసారి ప్రారంభమైన రైతు ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. ప్రభుత్వం ఒకవైపు రైతు సంఘాలతో చర్చిస్తూనే మరొకవైపు రైతులను ఢిల్లీలోకి ప్రవేశించకుండా శంభుకనోరీ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిలువరిస్తున్నాయి. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కోవడానికి రైతులు కూడా ట్రాక్టర్లు బుల్డోజర్లు, ఐరన్ షీల్డ్‌లు మాస్కులు పతంగులు రక్షణ కవచాలుగా ఉపయోగిస్తున్నారు. రైతు ఉద్యమంలోకి సంఘ విద్రోహశక్తులు ప్రవేశించాయని పార్టీలు రైతుఉద్యమాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎగదోస్తున్నాయని ప్రభుత్వం భావించకుండా రైతు సహజ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రైతు ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చకముందే పరిష్కార మార్గాలను వెతకాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఆందోళనలో ఇప్పటికే ఒక యువ రైతు మరణించారు. వందలాది మంది రైతులు గాయపడ్డారు. అయినా రైతులు తమ డిమాండ్ల సాధనకు ముందుకే కదులుతున్నారు. ఆరు నెలలైనా ఉద్యమాన్ని కొనసాగించే విధంగా రైతులు సిద్ధపడి వచ్చినట్లుగా కనపడుతుంది. కాబట్టి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. సమగ్రమైన వ్యవసాయ విధానం రూపొందించి ప్రభుత్వం హామీ ఇచ్చినమేరకు రైతుల ఆదాయాలను రెట్టింపు చేసే చర్యలుచేపట్టాలి. రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. ●

# చేనేత రంగాన్ని అభివృద్ధిపరచాలి


జి. యోగేశ్వరరావు

వ్యవసాయం తర్వాత ఔళి, చేనేతరంగాలు ఆర్థిక వ్యవస్థలో రెండో అతిపెద్ద రంగాలుగా నిలిచాయి. అధిక సంఖ్యలో ప్రజలకు ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. చేనేతకార్మికులు, అనుబంధ ఉద్యోగ సంఘాల్లో 70శాతం మంది మహిళలే ఉన్నారు. మహిళా సాధికారితలో ఈ రంగం అతి ముఖ్యపాత్ర పోషిస్తోంది. అదేకాకుండా నాలుగో అఖిల భారత జనాభా గణన 2019-20 ప్రకారం సుమారు 31.45 లక్షల కుటుంబాలు చేనేత, సంబంధిత కార్యకలాపాల్లో జీవనోపాధి పొందుతున్నాయి. చాలా కాలంగా చేనేత, చేతి వృత్తుల పరిశ్రమలు, తమ శ్రమను అందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయి. చేనేత రంగానికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక స్థానంఉంది. ఈరంగానికి చెందిన కార్మికులను గౌరవించడమే కాకుండా వారి సంక్షేమానికి తగిన కార్యాచరణ అవలంభిస్తోంది. ఈ రంగంలో ప్రస్తుత సవాళ్లను కూడా త్వరితగతిన పరిష్కరించింది. మౌలిక సదుపాయాలను బలోపేతం చేసింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న చేనేత అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమలో ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటిగా వర్ధిల్లుతోంది. సహకార శాఖలో 2,00,310 మంది చేనేత కార్మికులు, బయట సహకార శాఖలో 1,58,902 మంది ఉన్నారు. రాష్ట్రంలో సుమారు81వేల పవర్‌లూమ్‌లు సహకార, వెలుపల సహకార శాఖలో పనిచేస్తున్నాయి. కాటన్ 896, సిల్క్ 325, ఊలు 61తో కూడిన 1282 వీవర్స్‌కో ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. ఇవికాకుండా166 టైలర్‌సొసైటీలు, 193 పవర్లూమ్స్, ఇతర సొసైటీలు ఉన్నాయి. చేతనే ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ఒక ఉన్నత సహకార సంఘం'ఆప్కో' సమర్థవంతంగా పనిచేస్తోంది. దేశంలో చేనేతరంగాన్ని కాపాడి, అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ప్రయత్నం. ఈ నేపథ్యంలో కేంద్రం చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకాలతోపాటు నూలు సరఫరా పథకాన్ని కూడా అందిస్తోంది. ఈ పథకాల కింద ముడిపదార్థాలు, మగ్గాలు, ఉపకరణాల కొనుగోలు, దేశీయ సంస్థల పరిరక్షణ, అభివృద్ధిలో భాగంగా జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం మీద తీసుకుంటున్న శ్రద్ధతో సమానంగా చేనేత వస్త్ర, పరిశ్రమ మీదా తీసుకుంటోంది. కేంద్రం అందిస్తున్న అభివృద్ధి పథకాలకు రాష్ట్ర భుత్వం తగిన సంక్షేమాన్ని, సహకారాన్ని అందించి చేనేత రంగాన్ని పరిరక్షిస్తోంది. ప్రభుత్వసంస్థలు ఎంతచేసినా ఇంతపెద్ద కుటీర పారిశ్రామిక రంగం సరైనస్థాయిలో ప్రజల తోడ్పాటు, కొనుగోళ్లు లేకపోతే సుస్థిరంగా నిలదొక్కుకోవడం అసాధ్యం. ప్రతి భారతీయుడు తానుకొనుగోలుచేసే వస్త్రాలలో కనీసం 15-20 శాతం చేనేతతయారీలు వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం నిరంతరం జీవించగలుగుతుంది. చేనేత మీద ఆధారపడిన లక్షలాది కుటుంబాలు మనుగడ సాధించగలుగుతాయి. గ్రామీణ జీవనోపాధిలో అత్యంత ముఖ్యమైనదిగా చేనేత మంచిస్థానంలో నిలిచింది. భారతీయ చేనేత రంగం తక్కువ మూలధనంతో నిర్వహించగలిగిన అంశం. అద్భుతమని అనుకునేదంతా కళాకారుల చేతుల్లోనే ఉంది. ●

# కార్పొరేట్ టాక్స్‌తో నిరుద్యోగానికి చెక్

మేకిరి దామోదర్

నూతన సాంకేతిక, నయా ఉదార విధానాలు నిరుద్యోగాన్ని పెంచాయి. ఉద్యోగ, ఉపాధులను ఒక సార్వత్రిక హక్కుగా గుర్తించాలి. సంపన్నుల సంపదపై పన్నుతోనే నిరుద్యోగ నిర్మూలనమార్గం. ఏ నిరుద్యోగి యాచకుడుకాదు? ఉద్యోగ, ఉపాధుల కల్పన ప్రభుత్వాల బాధ్యత. మనదేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నానాటికీ తీవ్రరూపం దాల్చడంతో నిరుద్యోగుల జీవితాల్లో, వారి కుటుంబాల్లో కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. దీని మూలంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈ పరిణామాలు దేశానికి క్షేమం కాదు! విద్యావంతుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతున్నా ఉపాధి, ఉద్యోగాలు కల్పించబడనందువల్ల నిరుద్యోగుల రేటు పెరిగిపోతుంది. కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలవేళ నిరుద్యోగుల ఓట్లు దండుకోవడానికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీలవల విసిరి అధికార పీఠాన్ని అధిరోహించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గత పదేళ్ల పాలనలో ఆ ప్రక్రియలను చిత్తశుద్ధితో చేపట్టకుండా కల్లబొల్లి మాటలతో, అనేక లోపభూయిష్ట విధానాలతో నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినారు. స్వాతంత్య్రం అనంతరం దేశంలో నిరుద్యోగుల పరిస్థితి ఇంతలా దిగజారడం ఇదేప్రథమం. కరోనా సమయంలో లాక్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధులు కోల్పోయారు. వారిలో అనేక మందికి నేటికీ సరైన అవకాశాలు లభించడంలేదు. 2023-24లో స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) 2019-20లో నమోదైన దానికంటే 18% అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నప్పటికీ, గత ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో వృద్ధిలేదని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' అనే సంస్థ తెలిపింది. నిరుద్యోగుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండడానికి మరో కారణం. నయా సరళీకరణ విధానాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వాల పెత్తనం తగ్గడం, పెట్టుబడిదారీ, ప్రైవేటీకరణ పెరగడంతో ఉద్యోగ కల్పనలో వృద్ధిసగానికి సగం తగ్గిపోయింది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వందమంది చేసేపనిని 50 మందితోనే చేయిస్తున్నారు. తక్కువ మందితో పని చేయించుకొని ఎక్కువ లాభాలు ఆర్జించేందుకే ప్రైవేటు, కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం వారికి ఉండదు. నయా ఉదార వాద విధానాలు అమల్లోకి తెచ్చిన ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేటీకరణకు పూనుకున్నాయి. లాభాల బాట నడిపే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడంలో మునిగిపోయాయి. ఈ నిరుద్యోగ సమస్య నిర్మూలించబడాలంటే ఉపాధి కల్పనను ఓ హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించిన




ప్పటికీ అందుకయ్యే ఖర్చుజిడిపి 3శాతం మించదు. ఉపాధి పెరిగితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా వస్తు ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల ఉద్యోగుల కల్పన పెరుగుతుంది. ప్రజలకు ఉపాధి కల్పించాలంటే పార్లమెంటులో చట్టాన్ని చేయవలసి ఉంటుంది. ఇందుకు పాలకులు సంసిద్ధపడతారా అనేది ప్రశ్న? ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండటం అతడు లేదా ఆమె తప్పు కాదు. ముమ్మాటికీ ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆవ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకు చేతకాదని నిర్ధారణ అవుతుంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి. సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి. అంటే ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగాఉండాలి. దానికి రాజ్యాంగపరమైన గారంటీ ఉండాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏ విధంగా అంటే ఉపాధి హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధిహక్కు కూడా గ్యారంటీ చేయబడాలి. ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో 3 శాతం కన్నా ఎక్కువ ఖర్చుకాదు. ఒక నిరుద్యోగికి కనీస వేతనం నెలకు 20 వేల చొప్పున చెల్లించాలనుకుంటే ప్రస్తుతం నిరుద్యోగ రేటు10% ఉంటుందని లెక్కవేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకు ఏడాదికి రూ.9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇదిమన జిడిపిలో 3.2 శాతం. దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటుకన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది. ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిహరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం. దీని వలన ఉత్పాదకత వేగంగాపెరిగింది కానీ ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో ఇస్తూ వస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంటుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకొని పట్టణాలకు వలసలు పోవడం మొదలుపెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది. ఇలాంటివేళ రాజకీయ పార్టీలుసైతం అయిష్టంగా ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెబుతూ ప్రతి ఒక్కరికి కనీసం ప్రాథమిక ఆదాయం కల్పించాలన్న ప్రతిపాదనను ఓట్లు దండుకోవడానికి ముందుకు తెస్తున్నాయి. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ప్రభుత్వం దాన్ని రద్దుచేసే అవకాశం ఉంటుంది. కనీస ఆదాయం అనేది ప్రభుత్వాలు దయతో ఇచ్చే బిక్షకాదు? నిజానికి ఏ నిరుద్యోగి యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలు కావాలి లేదా ఉపాధి కల్పించబడాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమవుతున్నప్పుడు ఈ దేశంలో ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపేహక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్లు పొందగలగాలి. ఉపాధిహక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలని, దానికోసం దేశంలోని సంపన్నులుగా ఉన్న ఒక్కశాతం సూపర్ రిచ్ మీద ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వడం మానుకొని సంపదపన్నువిధిస్తే సరిపోతుంది. ఏది ఏమైనా ప్రభుత్వాలు ఆ యువతరానికి ఉద్యోగఉపాధిఅవకాశాలు కల్పించి 'యువశక్తి' నిర్వీర్యం కాకుండా చూడాలి. ●

# ప్రజావాక్కు



## మంత్రి పదవులు బిసిలకు కేటాయించాలి

తెలంగాణరాష్ట్రం నూతనంగా ఏర్పడినప్పటినుండి ఇప్పటి వరకు కీలకమైన పదవులు బిసిలకు కేటాయించలేరు. ఏ పార్టీ అధికారంలోకివచ్చినా బిసిలకు తగినన్యాయం చేయలేకపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కువజనాభా కలిగిన సామాజికవర్గం బిసి సామాజికవర్గం కానీ 2014 నుండి ఇప్పటివరకు కీలకమైన పదవిలో బిసిలు లేరు. ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇప్పటివరకు రాలేదు. కాబట్టి ఇంకో ఉప ముఖ్యమంత్రి పదవిని ఏర్పాటు చేసి బిసిలకు ఇవ్వాలి. కీలకమైన హోంశాఖని కూడా బిసిలకు కేటాయించాలి. అధికారమిచ్చే సామాజిక వర్గంబిసి కానీ పదవికి మాత్రం అర్హత లేకుండాపోయింది. రాబోయే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా ఒక ఉప ముఖ్యమంత్రి పదవి, హోంశాఖ పదవులుబిసిలకే కేటాయించాలి. అతిపెద్దసామాజిక వర్గం, బిసి సామాజిక వర్గం కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గ విస్తరణ చేసి బిసి సామాజిక వర్గానికి న్యాయం చేయాలి. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి బిసిలను ఓటర్లుగానే చూస్తున్నారు. కానీ అధికారం ఇవ్వడం లేదు.

-ముచ్కుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

## అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి. అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్‌లకు ఉచిత పథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు. డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-వి.వివేక్, విశాఖపట్నం

## ఆధార్ అవస్థలు తీర్చాలి

తెలంగాణలో ఏ ఆధార్ సెంటర్‌లో చూసినా కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. అరగంట సమయం కూడా పట్టని పనికి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రతి పనికి ఆధార్‌అవసరం కావడంతో నిత్యం సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో సొంతంగా చేసుకునే అవగాహన కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

## జీవోలు సవరించాలి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా పరిపాలనపై అభిప్రాయాలు ప్రజలకు ఉంటాయి. పాదయాత్రతో ప్రజలకు చేరవై ఒక అవకాశం పేరుతో, అత్యధిక మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించిన జగన్మోహన్ చాలా కాలంగా ఎవరితోనూ మాట్లాడడం లేదు. వారి కిందిస్థాయి వ్యక్తులు మాత్రమే మాట్లాడుతూ ఉన్నారు. బొత్స సత్యనారాయణ మాటలు ఎవరికీఅర్థంకాదు. సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగులకు, జగన్మోహన్ రెడ్డికి పెద్ద అగాధాన్ని సృష్టించేవారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఉద్యోగులకు కొన్ని వరాలు ఇవ్వండి. వారి కోరికలు గొంతెమ్మ కోరికలు కానే కాదని మరువకండి, పిఆర్సీ బకాయిలుఇవ్వండి. ఇంటి అద్దె ఎవరైనా పెంచుతారు కానీ తగ్గించరు. హెచ్‌ఆర్‌ఏ తగ్గించడం, ప్రకటించిన ఐఆర్ కంటే తక్కువగా పిఆర్సీ ప్రకటించడం పిఆర్సీ నివేదికనే బయట పెట్టకపోవడం. చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. చాలా బాధాకరంగా కూడా ఉంది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## అఖిల భారత విద్యాహక్కు

అఖిల భారత విద్యాహక్కు వేదిక విజయం సాధించింది. ఎలాగా అంటారా పోయినా ప్రభుత్వం కేజీ టూ పీజీ ఫ్రీ ఎడ్యుకేషన్ అని అన్నా ఇప్పటి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం అన్న మన ఊరు మన బడి అన్న ఇవన్నీ అఖిల భారత విద్యాహక్కు వేదిక పోరాట ఫలితమే. దాని పునాదులు తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉన్నాయి. మరి ఎంత బలంగా అంటే అసలు అఖిల భారత విద్యాహక్కు వేదిక ఏర్పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం సాక్షిగా ఫామ్ అయ్యేంత తెలంగాణలోను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను సంఘాలు విస్తృతస్థాయి పోరాటాల ఫలితంగా చాలా పాలిసీలు మార్చుకోవలసి వస్తుంది. ఇవ్వాలా స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చేత ప్రతి తండాకు ప్రతి గూడెంకి ప్రభుత్వ నినాదంగా మారింది.

-అవినాష్ భారత్, జనగామ

## గురుకుల గురువుల పిల్లలకు ఉచిత విద్య

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గురుకులాలో ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగింది. వారి పిల్లలు గురుకులలో చదువుకోవడానికి ప్రతి ఉద్యోగికి వారికుటుంబం నుండి ఒకరికి ఉచిత విద్యాసౌకర్యం గురుకులాలలో కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

05ATP27_05ATP27.qxd 26-02-2024 PM 10:48 Page 1



## పల్స్ పోలియో కార్యక్రమంను విజయవంతం చేద్దాం

**-వ్యాక్సినేటర్ల శిక్షణా కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్**

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



వ్యాక్సినేటర్లకు శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్

మార్చి 3,4,5 తేదీల్లో జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్ర మాన్ని సమీష్టిగా విజయవంతం చేద్దామని వైద్యులు డాక్టర్ వెంకటేష్ నాయక్ అన్నారు. మండల పరిధిలో ని రాకెట్ల గ్రామంలోని పీహెచ్‌సీలో సోమవారం ఆయన వ్యాక్సి నేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. పీహెచ్‌సీ పరిధిలో 14 పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి కేంద్రంలో నలుగురు సభ్యుల బృందం ఉండి పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించాలన్నారు. 3వ తేదీన సదరు కేంద్రాల్లో చుక్కలు వేయాలని, 4,5 తేదీల్లో ఇంటింటికీ వెళ్లాలన్నారు. పిల్లలందరికీ చుక్కల మందు తప్పక వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సీహెచ్‌ఓలు భవాని, భారతి, హిమబిందు, నాగసురేఖ, రూప, ఏఎన్‌ఎంలు పద్మావతి, కోమల, అనూష, లలిత, సలీమా, సీఓ భగవాన్‌దాస్ పాల్గొన్నారు.

## గాయపడ్డ కూలీలకు మెరుగైన వైద్యం అందించాలి

**-వలసల నివారణకు గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలి**

**-క్షతగాత్రులను పరామర్శించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



గాయపడ్డ కూలీలను పరామర్శిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు. చిత్రంలో జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ఉన్నారు.

ఉరవకొండ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళా వ్యవ సాయ కూలీలకు ప్రభుత్వం మెరుగై న వైద్యం అందించి ఆదుకో వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వజ్రకరూరుకు చెందిన క్షతగాత్రులను పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్‌తో కలిసి పరామర్శించారు. గ్రామల్లో చేయడానికి పనులు లేకపోవడంతోనే కూలీలు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఉపాధి నిధులకు కేంద్రం కోత వేస్తే వాటిని సాధించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గాయపడిన ప్రతి కూలీకు 5 లక్షల చొప్పున పరిహారం అందించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులతో వాహనాలు తిరగకుండా పోలీస్‌శాఖ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప, యం.బాలరంగయ్య, నగర కార్యదర్శులు ఆర్.వి.నాయుడు, రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## రాయలసీమ కరువును రూపుమాపుతున్న సీయం జగన్

**-హంద్రీనీవా సుజల స్రవంతితో రాయలసీమ జిల్లాలకు కృష్ణాజలాలు**

**-వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి**

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

రాయలసీమ జిల్లాల్లో కరువును రూపుమా పడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పక్కా ప్రణాలికతో ముందుకెళుతున్నారని వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలం జలాశయం నుండి వరద నీటిని హంద్రీనీవా కాలువ ద్వారా రాయలసీమ జిల్లాలకు తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీటిని, వందలాది గ్రామాలకు తాగునీటి అందిస్తున్నార న్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక చొరవ కారణంగా హంద్రీనీవాకు నేటికీ నీళ్లు వస్తున్నాయని దీంతో ఉరవకొండ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో పంట చేతికందుతోందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కృష్ణా జలాలను కుప్పం నియోజకవర్గానికి తీసుకెళ్లడం శుభ పరిణామమన్నారు. తాగు, సాగునీటి కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కుప్పం ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తున్నారన్నారు. కుప్పం నియోజక వర్గంలోని 110 మైనర్ ఇరిగేషన్ చెరువుల ద్వారా 6,300 ఎకరాల ఆయక ట్టుకు సాగునీరు, కుప్పం పలమనేరు నియోజకవర్గాల్లోని 4.02 లక్షల జనాభాకు తాగునీరు అందించడం చారిత్రాత్మకమన్నారు. 560.29 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేసి ఇచ్చిన మాటను సీయం జగన్ నిలబెట్టుకున్నారన్నారు. ఈ సమావేశంలో ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సత్యంరెడ్డి, నాయకులు పురుషోత్తం, తేజమూర్తి, తిలక్, రాంబాబు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ఫ్లెక్సీ గలాటా - పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వైనం

లేపాక్షి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



లేపాక్షిలో ధర్నా నిర్వహిస్తున్న హిందూ సంఘాలు

మండల కేంద్రమైన లేపాక్షిలో ఆదివారం రాత్రి ఛత్రపతి శివాజీ ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. ఈ విషయాన్ని గమనించిన శివాజీ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీ చించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. రాత్రి కావడంతో పోలీసులు ఇరు వర్గాల వారిని ఇళ్లకు పంపించివేశారు. సోమవారం ఉదయం బిజెపి, భజరంగ్‌దళ్, ఛత్రపతి శివాజీ యువజన నాయకులు, కార్యకర్తలు లేపాక్షిలో శివాజీ ఫ్లెక్సీ చించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ లేపాక్షిలో ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న హిందూపురం రూరల్ సిఐ ఈరన్న, లేపాక్షి ఎస్ఐ గోపి సిబ్బందితో లేపాక్షి బస్టాండ్ చేరుకుని ధర్నా చేస్తున్న వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో ఆందోళకారులను స్టేషన్‌కు తరలించారు. సిఐ ఆధ్వర్యంలో ఫ్లెక్సీ చించిన వారి ఆచూకి కోసం విచారణ చేపట్టారు. విచారణలో ఫ్లెక్సీ చించిన వారు ఎవరన్నది తేలితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బిజెపి, భజరంగ్‌దళ్, శివాజీ యువసేన నాయకులు, కార్యకర్తలు సూచించారు. దీంతో వివాదం సద్దుమణిగింది. ఈ నేపథ్యంలో బస్టాండ్ ప్రాంతంలో సిసి కెమెరాల ఏర్పాటుకు అవసరమైన నిధులు సేకరించాలని ఎస్ఐ యువతకు సూచించారు. ఇందులో భాగంగా తన భాగంగా 5 వేల రూపాయలను సిసి కెమెరాల కొనుగోలుకు అప్పటికప్పుడు అందచేశారు. శివాజీ యువజన సభ్యులు మరో 10 వేల రూపాయలను సిసి కెమెరాల ఏర్పాటుకు ఇస్తామని పేర్కొన్నారు.

## పి.సడ్లపల్లిలో శ్రీబసవేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ

లేపాక్షి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



బసవేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ



పూజల్లో పాల్గొన్న నాయకులు

మండలంలోని పి.సడ్లపల్లి గ్రామంలో సోమవారం శ్రీబసవేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తజన సందోహం నడుమ ఘనంగా జరిగింది. తెల్లవారుజామున నారాయణ, సూర్యనారాయణ సమేత బసవేశ్వరస్వామి విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ జరిగింది. అనంతరం కళా హోమం, దేను దర్శనం, కదలిచెదన ము, దర్పణ దర్శనముపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఆదిత్య రుద్ర హోమాలు నిర్వహించారు. 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామివారికి మహాకుంభాభిషేకం, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో సర్పంచు అశ్వర్థనారాయణ, వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బానాల శ్రీనివాసరెడ్డి, జెకె ప్రభాకర్, నాయకులు కోటిపాన్న, అశ్వర్థరెడ్డి, గ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల్లోకి వెళ్ళేందుకు అమిలినేని కార్యచరణ

కంబదూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితాలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేనీ సేరేంద్ర బాబు నాయుడును ప్రకటించడంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రజల్లో కి తీసుకెళ్లేందుకు అమిలినేనీ ప్రత్యేక కార్యచరణ రూపోందించుకుంటు న్నాడు. ఈసందర్భంగా ఆయనఅనుచరులు సోమవారం సోమవారం కళ్యాణ దుర్గం,కంబదూరు మండల పరిధిలో పలు గ్రామాల్లో అమిలినేనీ ప్లెక్సీఇలు ఏర్పాటుచేశారు. ఆయన ఈనెల 29 నుంచి ప్రజల్లోకి వెళ్ళేందుకు మండలాల వారిగా పర్యటించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## గంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నల్లచెరువు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



గంగమ్మ తల్లి మూలవిరాట్



గంగమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి గ్రామపంచాయతీ దేవిరెడ్డిపల్లి నందు నూతనంగి నిర్మించిన శ్రీయాతంబావి గంగమ్మ తల్లి దేవస్థానం నందు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, బిసి స్టేట్ డైరెక్టర్ శంకర్, ఎంపిటిసి జొన్న సుజాత, డైరెక్టర్ ఆదిమూర్తి, జేఏసి కన్వీనర్ రాజా శేఖర్, గోవింద్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

## వలసలు నివారించి గాయపడ్డ కూలీలకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలి

**- విలేఖరుల సమావేశంలో సీపీఎం పార్టీ నాయకుల డిమాండ్**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి మధుసూదన్ తదితరులు

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

వలసలను నివారించి కూలీ లకు గ్రామాల్లోనే పనులు కల్పిం చాలని, అదేక్ర మంలో ఉరవ కొండ శివార్లలో బొలెరో వాహనం బోల్తాపడిన ఘట నలో గాయపడిన మహిళా కూలీలు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం పరిహారం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. మిరప కోయడానికి పాల్తూరుకు వెళుతూ ఉరవకొండ శివార్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వజ్రకరూరుకు చెందిన దాదాపు 26 మంది మహిళా కూలీలు గాయపడటం, అందులో పలువురికి తీవ్రగాయాలు కావడం బాధకలిగించే విషయమన్నారు. గ్రామంలోనే చేయడానికి పనులుంటే వారు పొట్టికూటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది కాదన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వారు అడిగినన్ని రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పంట కోతల సమయంలో ఇలాంటిరోడ్డు ప్రమాదాలు జరుగు తూనే ఉన్నాయని వాహనాల్లో పరిమితులకు మించి కూలీలను తరలించకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా

బుక్కపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీసత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మక్బుల్ హుస్సేన్, జిల్లానైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎస్.అబ్దుల్ ఖయ్యుంలు తెలియజేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ రెండు ప్రముఖ కంపెనీలలో పని చేయుటకు 10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 35సంవత్సరాలలోపు వయస్సు గల వారినుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందన్నారు. వీరికి నెలకు రూ.10 వేల నుండి 17 వేల వరకు జీతం, శ్రీసత్యసాయి జిల్లా లేదా హైదరాబాద్‌లలో ఉద్యోగం కల్పించడం జరుగుతందన్నారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలతో ఉదయం 09:00 గంటలకు ఈ జాబ్ మేళాలో పాల్గొనాలనిమరిన్ని వివరాలకు వెబ్ సైట్ లేదా 7981541994 ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరన్నారు.

## ఎస్‌పిని కలుసుకున్న పదొన్నతి పొందిన సిఐ




ఎస్‌పికి పుష్పగుచ్చం అందిస్తున్న సిఐరాజ్‌కుమార్

పుట్టపర్తి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నంద్యాలలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సిఐగా పదోన్నతిపై శ్రీసత్యసాయి జిల్లాకు బదిలీపై వచ్చిన రాజ్‌కుమార్ సోమవారం జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఆయననుఅబినందించి విధులు బాగా నిర్వహించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.

## స్పందన పిటిషన్లను సత్వరం పరిష్కరించండి

**-జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి**



స్పందన పిటిషనర్ల సమస్యలు ఆలకిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే పిటిషనర్ల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వారికి న్యాయం జరిగేలా సత్వరం పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారంజిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలకు ఎస్‌పికి నేరుగా తమ సమస్యలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి సమస్యలను సావధానంగా విని ప్రజల నుండి 27 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి విష్ణు, డిసిఆర్‌బి సిఐ శ్రీహర్ష, లీగల్ అడ్వైజర్‌సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళతాం

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మెబాట పట్టవలసి ఉంటుందని రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు విన్నవించుకున్నారు. సోమవారం ఈ మేరకు వారు స్పందన కార్యక్రమంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధి హామీ సిబ్బంది జెఏసి నాయకులు చైర్మన్ వెంకటరమణ, సాయిరాం, తదితరులు మట్లాడుతూ, గత 18 యేళ్ళుగా ఉపాధి హామీలో పనిచేస్తున్న సిబ్బందిని పదోన్నతి కల్పించే గ్రేడ్ ఫిక్స్ చేయడంలో ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో తమకు అన్యాయం జరుగుతోందన్నారు. వ్రాతపరీక్ష, నైపుణ్యత పరీక్షల ద్వారా తాము ఎంపికయ్యామన్నారు. ఈ పథకంలో పని చేస్తున్న వారికి గ్రేడ్‌లను నిర్ణయించకపోవడంతో పిఆర్‌సిని అందుకోలేకపోతున్నామన్నారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కలెక్టర్‌నుకోరామన్నారు. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే ఉపాధి సిబ్బంది సమ్మెలోకి వెళతామన్నారు.

## అనంతకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



కార్యకర్తలతో కలిసి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

తాడిమర్రి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఎన్నికలప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అనంతపురంలో చేపట్టిన బహిరంగ సమావేశానికి తాడిమర్రి మండలం నుంచి వందలాది కార్యకర్తలు ఉత్సాహంగా తరలి వెళ్లారు. చాలా కాలం తర్వాత అనంతపురం పట్టణంలో నిర్వహిస్తున్న సభకు మల్లిఖార్జున ఖర్గే, షర్మిల తదితరులు వస్తుండటంతో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. మండల కాంగ్రెస్ కన్వీనర్ బ్యాళ్ల కాటమయ్య ఆధ్వర్యంలో పలు గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలతో వాహనాల్లో వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షులు వెంకటరెడ్డి, గిరి, కిరణ్, రామ్ చరణ్ తదితరులు పలు వాహనాల్లో తరలివెళ్లి కాంగ్రెస్ పార్టీకి తాము గ్రామాల్లో ఉన్నామంటూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బ్యాళ్ల కాటమయ్య మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని పేర్కొన్నారు.

## టిడిపి నుండి వైసిపిలోకి చేరిక



ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో వైసిపిలోకి చేరుతున్న టిడిపి నాయకులు

నంబులపూలకుంట, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెలిచెలమల గ్రామానికి చెందిన బోరెడ్డి కుటుంబం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పులిగుండ్లపల్లి హరిజనవాడకి చెందిన గుంత జయరాజ్, బెల్లం జయన్న, గుంత ప్రకాష్, ఉత్తయ్య, ప్రవీణ్‌కుమార్, రాజు తదితరులు కదిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్,హిందూపురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ మరియు ఎమ్మెల్సీ మంగమ్మ, రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 30 కుటుంబాలు టిడిపి నుండి వైసిపి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఎస్‌యండి ఇస్మాయిల్, బిసి రాష్ట్ర నాయకులు బత్తల వెంకటరమణ, మైనార్టీ నాయకులు సాదత్ అలీ, మాజీ టెంపుల్ చైర్మెన్ గోపాలకృష్ణ, మాజీమునిసిపల్ చైర్మెన్ ఫర్హాన ఫయాజ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి- యంజి.రెడ్డి

తనకల్లు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:



ఎంజిరెడ్డిని కలిసిన హిందూపురం ఎంపి అభ్యర్థి శాంతమ్మ

వైసిపి అభ్యర్థుల విజయానికి పనిచేయాలని హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శాంతమ్మ పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజి గ్రూప్స్ అధినేత ఎంజి రెడ్డిని సోమవారం బెంగులూరులోని ఆయన నివాసంలో ఆమె మర్యాదపూర్వకంగా కలిపారు. ఈ సందర్భంగా ఎంజి రెడ్డి దంపతులు బోయ శాంతమ్మను దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. బోయ శాంతమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలంటే జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో వైసిపి విజయానికి అండగా ఉండాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎంజి రెడ్డి కదిరి అసెంబ్లీ అభ్యర్థులు మక్బుల్ అహ్మద్ హిందూపురం పార్లమెంట్ బోయ శాంతమ్మ విజయం కోసం తనవంతు కృషి చేస్తానని యంజి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొక్కంటి క్రాస్‌లో ప్రజా పోరు యాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న హసనాపురం చంటి

తనకల్లు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

బీజేపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రజా పోరు యాత్రరాష్ట్ర కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి సారథ్యంలో కదిరి నియోజకవర్గ ప్రజాపోరు యాత్ర కన్వీనర్ గొడ్డెండ్ల వెంకటేష్, కో కన్వీనర్ హసనాపురం చంటి ఆధ్వర్యంలో ప్రజా పోరు యాత్ర కదిరి నియోజకవర్గం తనకల్లు మండలంలోని కొక్కంటి



కొక్కంటి క్రాస్‌లో ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

క్రాస్‌లో నిర్వహించారు. ఇందులో బాగంగా తనకల్లు, ఈతోడు గ్రామాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిటి ఆంజినేయులు, నియోజకవర్గ ప్రజాపోరు యాత్ర కోకన్వీనర్ హసనాపురం చంటి, మండల ఇన్‌చార్జ్ మేకల నాగార్జున, మండల అద్యక్షులు రఘునాథ్‌రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లాఉపాధ్యక్షులు కెసి వెంకటనారాయణ, లచ చ్చయ్య, శంకర్, భయారెడ్డి, సురేష్, నరేష్, రఘునాథ్‌రెడ్డి, నల్లచెరువు, తనకల్లు బిజేపి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కందికుంట

నల్లచెరువు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి గ్రామ పంఛాయతీలో దేవిరెడ్డిపల్లి గ్రామంలో నూతన హంగులతో వెలసిన గంగమ్మ గుడి విగ్రహ ప్రతిష్ఠ గ్రామస్తుల సహకారంతో గంగమ్మ దేవస్థానం నిర్మించబడ్డారు. గ్రామ ప్రజలు నియమనిబంధనలతో మూడు రోజుల పాటు గ్రామ దేవత గంగమ్మకు పూజలు అందించి మూడవరోజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

## బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే అందచేస్తున్న దృశ్యం

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెంది జీవనాధారం కోల్పోయిన బాధిత కుటుంబాలకు సోమవారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి 10 లక్షల రూపాయల వైఎస్ఆర్ బీమా చెక్కులను అందచేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని మామదూరు గ్రామానికి చెందిన నాగరాజు, తిమ్మప్పతో పాటు మరో ఇద్దరు మృతి చెందారు. వారిలో ఇది వరకే రెండు కుటుంబాలకు ఎమ్మెల్యే వైఎస్ఆర్ బీమా చెక్కులను అందచేశారు. ప్రస్తుతం నాగరాజు భార్య జయమ్మ, తిమ్మప్ప భార్య లక్ష్మీదేవికి 5 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు దినసరిమార్కెట్‌కు వేలం

- కమీషనర్ శ్రీనివాసులు

గుత్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


మాట్లాడుతున్న కమీషనర్

గుత్తి మున్సిపల్ పరిధిలో దినసరి సుంకం వసూలుకు బహిరంగవేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. అదేవిధంగా జంతువధశాల సుంకంకు సంబంధించి వేలాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల వారు నిబంధనల మేరకు దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

## గుత్తిలో చోరీ

గుత్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


చోరీ జరిగిన ప్రాంతం

గుత్తి పట్టణంలోని బిసి కాలనీలో బ్యాంకు ఉద్యోగి ఠాగూర్ నూతనంగా నిర్మిస్తున్న గృహంలో చోరి జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి బయట వున్న నీటి మోటర్‌ను, కేబుల్‌ను స్టార్టర్‌ను చోరీ చేశారు. ఈ సంఘటనలో దాదాపు 60 వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో వుంది.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

మడకశిర టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సింహగిరి ఫోర్ వీలర్ డ్రైవర్ అసోషియేషన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం రాష్ట్ర కార్ధయర్శి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజలకు తాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవికాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీటిని సింహగిరి ఫోర్ వీలర్ డ్రైవర్ అసోషియేషన్ సభ్యుల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాలకృష్ణరెడ్డి, డీలర్ రమేష్, నాగభూషణ్‌రెడ్డి, మధుసూధన్, ఫోర్ వీలర్ డ్రైవర్ అధ్యక్షులు గౌడ, డ్రైవర్లు సైఫుల్లా, చిత్తప్ప, రవి పాల్గొన్నారు.

## పచ్చని చెట్లను నరికితే అడ్డుకుంటాం..

- గ్రీన్ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు కామరాజు

అగళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ అధ్యక్షులు

మడకశిర ప్రాంతంలో పచ్చని చెట్లను ఎవరు నరికినా అడ్డుకుంటామని, గ్రీన్ భారత్ ఫౌండేన్, మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు కోడిపల్లి కామరాజు తెలిపారు. పర్యవరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో గ్రీన్‌భారత్ ఫౌండేషన్ ఛైర్మన్ శంకర్‌నారాయణ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా వేలాది మొక్కలను వారు పెంచి పోషించారని, ఏ పాఠశాలకు వెళ్లినా అక్కడ పచ్చని మొక్కలు వెల్లివిరిసేలా అగళి ఉన్నత పాఠశాలలో గత 20 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయునిగా పని చేస్తున్న సమయంలో గ్రీన్ భారత్ వాలెంటీర్లను ఏర్పాటు చేసుకుని అగళజ మండలంలోని పాఠశాలలతోపాటు అగళి ఉన్నత పాఠశాలలో వందలాది మొక్కలు నాటించారని, ఆ చెట్ల కిందే ప్రస్తుతం విద్యార్థులు సేదతీరడం, మధ్యాహ్న భోజనం బుజించడం, పాఠాలు నేర్చుకోవడం చేస్తున్నారని, తమ గురువు ఆదేశాల మేరకు పచ్చని చెట్లను నరికే వారిని అడ్డుకుంటామని తెలిపారు. ఇటీవల కాలంలో మండలంలోని పచ్చని చెట్లను నరుకుతున్నట్లు మాకు సమాచారం అందిందని, ఇక మీదట చెట్లను నరికితే అడ్డుకుంటామన్నారు. శిక్షలు పడే విధంగా న్యాయస్థానాల్లో పోరాటాలు చేస్తామని తెలిపారు.

## ఘనంగా మాగోడు రంగనాథస్వామి రథోత్సవం

అగళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


రథాన్ని వివిధ రకాల పూలతో అలంకరించిన దృశ్యం

అగళి మండలానికి సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రం శిర తాలూకా మాగోడు గ్రామంలో వెలిసిన పురాతన మాగోడు రంగనాథ స్వామి రథోత్సవం సోమవారం అంగ రంగ వైభవంగా జరిగింది. గత రెండు రోజులుగా మొదటి రోజు జలది ఉత్సవం రెండవ రోజు మడి తేరును లాగడం అనంతరం పెద్ద తేరును శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం లాగడం ఆనవాయితీ. స్వామి మూల విరాట్‌లను వివిధ రూపాల్లో అలంకరించారు. ఉత్సవ విగ్రహాలను రథంపై పెట్టి ఊరేగించారు. మాగోడు రంగనాథస్వామికి పూలు అంటే ముక్కువ కావున పూల హారాలను భక్తులు తామనుకున్న కోరికెలు నెరవేరాలని రథంపై పూల హారాలపై వేస్తారు. ఈ స్వామి ఉత్సవంలో పాల్గొంటే అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం. సంతానం లేని వారికి సంతానం కలగడం, దీర్ఘకాలక రోగాలు నయం కావడం, ఐశ్వర్యం సిద్దించడం జరుగుతుంది కావున ఆంధ్ర-, కర్నాటక ప్రాంతానికి చెందిన వారు వేలాది మంది భక్తులు ఈ రథోత్సవంలో పాల్గొని స్వామి ఆశీస్సులను పొందారు. ఆలయం చుట్టు పక్కల భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

## వలస పక్షులు వస్తాయి దోచుకుని వెళ్లాయి

- మరో వలస పక్షి దోచుకోవడానికి ఎంటర్ అవ్వాలని చూస్తోంది..
- జగన్‌కు అమ్మ, చెల్లి, బాబాయ్ అంటే లెక్కలేదు..
- పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత

పెనుకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


మాట్లాడతున్న సవిత

వలస పక్షులు వస్తాయి దోచుకుని వెళ్లాయి.. మరో వలస పక్షి దోచుకోవడానికి వచ్చింది అని తెలుగు దేశం పార్టీ పెనుకొండ అభ్యర్థి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత అన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైసిపి పాలనలో వ్యవస్థలన్ని నాశనం అయ్యాయన్నారు. జగన్ ఓ నియంత తన సొంత బాబాయ్‌నే హత్య చేయించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. అమ్మ, చెల్లినే బయటకు పంపాడని రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తాడు అని మండి పడ్డారు. జగన్ ఇచ్చిన ప్రతి మాట అపద్దం, ప్రతి అడుగు అపద్దం అనిప్రజలు అందరికీ తెలిసిందన్నారు. పెనుకొండకు వలస పక్షి వచ్చిందని, వచ్చి రాగానే దోచుకోవడానికి పూనుకుందని ఆరోపించారు. కళ్యాణదుర్గంలో నాయకులు, కార్యకర్తలు తన భుజాల మీద వేసుకుని గెలిపించిన వారిపైనే కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన ఘనత ఈ వలస పక్షిదేన్నారు. ఈ ఎన్నికల్లో సైకిల్, గ్లాస్ దెబ్బకి ఫ్యాను ఫీజులు ఎగిరిపోతాయని, తేదేపా జనసేనకూటమి 175 స్థానాల్లో గెలిచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. పార్టీలో విభేదాలు లేవని అందరినీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తామని అన్నారు. పెనుకొండ కోటపై తెలుగుదేశం పార్టీజెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కుమార్, సీనియర్ నాయకులు మాధశనాయుడు మాజీ జడ్పిటిసి వెంకటరమణ, పెనుకొండ మండల పార్టీ మాజీ కన్వీనర్ శ్రీరాములు, సోమందేపల్లి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, రొద్దం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, మాజీ ఎంపిపి నరసింహులు, పెనుకొండ జనసేన పార్టీ మండల కన్వీనర్ మహేష్, రొద్దం జనసేన మండల కన్వీనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి కవాలంటే జగన్‌ను ఆశీర్వదించండి

- ఎంపి అభ్యర్థి శాంతమ్మ

అగళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి శాంతమ్మ

వైఎన్ఆర్‌సిపి హిందూపురం ఎంపి అభ్యర్థి శాంతమ్మతోపాటు మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి సమన్వయ కర్త ఈరలక్కప్పలు అగళి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పి.బ్యాడిగెర, కెంకెర, గాయత్రి కాలనీ తదితర గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించడంతోపాటు ఓటర్లను ఉద్దేశించి సమావేశంలో శాంతమ్మ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం, అభివృద్ధి కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. అదే విధంగా హిందూపురం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న శాంతమ్మతోపాటు, మడకశిర నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్పకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తప్పకుండా మీ ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాస్, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు జిబి శివకుమార్, ఎంపిపి రేణుకా కామరాజు, సచివాలయాల కన్వీనర్ మహేంద్ర, సీనియర్ నాయకులు తిప్పేస్వామి, ఎంజారప్ప, ముద్దరంగ, శివన్న, సతీష్, నటరాజ్, చంద్రప్ప, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో మాట తప్పిన జగన్

- ఎంఎల్ఎకు ఒక న్యాయమూ రైతులకు మరో న్యాయమా..?
- బిజెపి ఆధ్వర్యంలో రైతుల ఆందోళన

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


విద్యుత్ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న గోనుగుంట్ల అనుచరులతో పాటు రైతులు

అధికారంలోకి వస్తే నాణ్యమైన విద్యుత్‌ను రోజుకు 9 గంటల పాటు సరఫరా చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో జగన్ మాట తప్పి మడమ తిప్పారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద ఆందోళనకు దిగారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. బిజెపి నాయకుడు గొట్లూరు చంద్ర మాట్లాడుతూ స్థానిక ఎంఎల్ఏ నిర్వహిస్తున్న కంకరమిషన్‌కు మాత్రం 24 గంటలపాటు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారని, అయితే రైతులకు మాత్రం కేవలం 4 గంటలు మాత్రమే సరఫరా అవుతోందని వాపోరు. ఎంఎల్ఎకు ఒక న్యాయమూ రైతులకు మరో న్యాయమా అంటూ వారు నిలదీశారు. విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయకపోగా విద్యుత్ చార్జీలు బాదుడే బాదుదుగా పెంచడంతో రైతులకు ఆర్థికభారం పెరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ వినియోగం పెరిగితే ఓల్టేజీ సామర్థ్యం పెంచాలని వారు సూచించారు. విద్యుత్ కోతలతో నియోజకవర్గ వ్యాప్తంగా పంటలు ఎండిపోతున్నాయని, సక్రమంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. కరెంట్ కష్టాలను తొలగించి సాగుచేసిన పంటలను కాపాడాలని వారు అధికారులను కోరారు. వేసవి ప్రారంభంలోనే విద్యుత్ కోతలు అధికం అయ్యాయని వారు ఆందోళన చెందారు. సమయం సందర్భం లేకుండా విద్యుత్ కోతలు ఉండడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరానిపాట్లు పడుతున్నారని వారు వాపోయారు. బోరు బావుల్లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ కరెంట్ కోతలతో పంటలను రక్షించుకోలేని దుస్థితి ఎదురయ్యిందన్నారు. రైతుల బాధలు అర్థం చేసుకుని నిరంతరాయంగా 9 గంటల పాటు కరెంట్ సరఫరా చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అంబటి సతీష్ కుమార్, అంబటి బదరీనాథ్, అరవిందరెడ్డి, డిష్ రాజు, తుంపర్తి పరమేష్, సూర్యనారాయణరెడ్డి, దుస్సా కృష్ణ, నబీరసూల్, నారాయణస్వామి, పుల్లయ్యలతో పాటు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో ఏకలవ్యుడి విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి

-స్పందనలో విన్నవించిన ఎరుకుల సేవా సంఘం నాయకులు

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఎరుకుల కులదైవమైన ఏకలవ్యుడి విగ్రహం ఏర్పాటుకుగాను ఉరవకొండ పట్టణంలోని ప్రధాన కూడలిలో స్థలం కేటాయించాలని ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలేగుండ్ల శేఖర్ కోరారు. పట్టణంలోని మండల తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సంఘం ఇతర నాయకులతో కలిసి ఆయన ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. మహాభారతంలో ఎంతో విశిష్టమైన చరిత్ర కల్గిన ఏకలవ్యుడి విగ్రహం ఏర్పాటుచేసి ఆయన ఔన్నత్యాన్ని అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయిస్తే సంఘం తరపున విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షులు సాకే వసంత్, ప్రధాన కార్యదర్శి సాకే పురుషోత్తం, పట్టణ అధ్యక్షులు వీరేంద్ర, నియోజకవర్గ నాయకులు వై.రాము, సుబ్బరాయుడు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ శివార్లలో ఘోర ప్రమాదం..!

- టైరు పంక్చరై గుంతకల్లు రోడ్డులో బోల్తాపడ్డ బొలేరో పికప్ వాహనం - 25 మంది మహిళా కూలీలకు గాయాలు, మరో ఐదుగురి పరిస్థితి ఆందోళనకరం - ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో 45 మందికిపైగా కూలీలు - గంటసేపైనా అంబులెన్స్‌లు చేరుకోకపోవడంతో ఇబ్బందుపట్ల క్షతగాత్రులు





అదుపుతప్పిన బొలేరో పికప్ వాహనం, తీవ్రంగా గాయపడిన మరియమ్మ,గాయపడినవారి దృశ్యాలు







ఘటనా స్థలంవద్ద స్థానికులతో విచారిస్తున్న సీఐ యం.తిమ్మయ్య


108లో మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మిరప కోయడానికి కూలీలతో వెళుతున్న బొలేరో పికప్ వాహనం టైరు పంక్చరై బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న రెక్కాడితేగాని డొక్కాడని 25 మంది మహిళా కూలీలు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఉరవకొండ శివార్లు గుంతకల్లు రోడ్డులో చోటు చేసుకుంది. ఈ ఘోర ప్రమాదంలో గాయపడిన వారిలో ఐదుగురికి తీవ్ర గాయాలుకాగా వారి పరిస్థితి అందోళనకరంగా ఉండగా ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో దాదాపు 45 మందికి పైగా కూలీలు ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులు, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... వజ్రకరూరుకు చెందిన కూలీలు దాదాపు 45 మందికిపైగా మండల కేంద్రం నుండి బొలోరే పికప్ వాహనంలో విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో మిరప కోయడానికి బయలుదేరారు. వాహనం గుంతకల్లు రోడ్డులో ఉరవకొండ పట్టణ శివారుకు చేరుకోగానే ఒక్కసారి దాని టైరు పంక్చర్ కావడంతో అదుపుతప్పి రోడ్డుపక్కన పల్టీలు కొట్టింది. దీంతో కొందరు కూలీలు వాహనం కింద, మరికొందరు చెల్లచెదురుగా పడిపోయారు. దీంతో గాయపడినవారి అరుపులు, కేకలు వేయడంతో అటుగా వెళుతున్న ప్రయాణీకులు, పొలాల్లో పనులకు వెళుతున్నవారు స్పందించి బోల్తాపడ్డ వాహనాన్ని పైకిలేపి గాయపడిన వారిని ఒక్కొక్కరిగా పక్కకు తీసుకొచ్చారు. అయితే ఘటన జరిగిన గంట తరువాత కూడా గాయపడిన వారిని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించేందుకు అంబులెన్స్‌లు చేరుకోకపోవడంతో ప్రైవేటు వాహనాలు, ద్విచక్రవాహనాల్లోనే కొందరిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో వజ్రకరూరుకు చెందిన మండ్ల ఓబులమ్మ, పల్లె సుశీలమ్మ, నల్లబోతుల లాలెమ్మ, మండ్ల జీవమ్మ, మండ్ల రాజమ్మ, మండ్ల అరుణ, బోయ లక్ష్మిదేవి, సి.భాగ్యలక్ష్మి, ఉట్టెక్కగారి ఆదెమ్మ, సుబ్బలక్ష్మమ్మ, మండ్ల ఇందిరమ్మ, భగవంతప్పగారి రామాంజినమ్మ, మండ్ల సుశీలమ్మ, ఎన్.సుంకమ్మ, సుంకమ్మచ కిష్టమ్మ, రెబికా తదితరులు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన మరియమ్మ, తల్లికూతుళ్ల సునీత, కృపలతోపాటు జ్యోతి, లక్ష్మిదేవి, భాగ్యలక్ష్మిల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అత్యవసర చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో వాహనం డ్రైవర్ వన్నూరు స్వామికు కూడా తలకు బలమైన గాయంకాగా జిల్లా కేంద్రానికి తరలించారు. ఘటన జరిగిన వెంటనే యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్య యాదవ్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించి వారికి వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

## అమరాపురం గ్రామాభివృద్ధి అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

అమరాపురం,పిబ్రవరి 26,ప్రభాతవార్త:


సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం గ్రామం నందు శ్రీ చోళమాంబ దేవి జాతర మహోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరగడానికి కృషి చేసిన శివకుమార్ గౌడ్‌ను అమరాపురం గ్రామ అభివృద్ధి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పద్మరాజ్ జైన్, బండ్లపల్లి అశ్వర్థనారయణ, మూలకుంట సురేష్ బాబు, హలుకూరు ఎం.ఎస్ రామకృష్ణ తదితరులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామ దేవత ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరపడం అభినందనీయమన్నారు. అమరాపురం గ్రామ పరిధిలోని ఐదు గ్రామాల ప్రజల సమక్షంలో 102 ఏండ్ల అనంతరం గ్రామ దేవత ఉత్సవాలను జరపాలని సంకల్పంతో గ్రామ పెద్దలు ప్రజలను ఐక్యత రాగంతో దేవాలయం నూతన హంగులతో నిర్మాణానికి కృషి చేసినందుకు శివకుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు.

## ఇంటర్ ఓపెన్ స్కూల్‌కరాటే ప్రతిభ కనబర్చిన శ్రద్ధ స్కూల్ విద్యార్థులు

మడకశిరటౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


కరాటా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

ప్రముఖ వాణిజ్య కేంద్రంగా విరాజిల్లుతు వస్తున్న హిందూపురం పట్టణంలో ఆదివారం నిర్వంచిన రెండవ ఇంటర్ స్కూల్ కరాటే క్రీడా పోటీల్లో మడకశిర పట్టణంకు చెందిన శ్రద్ధ ఇంటలెక్చువల్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి ట్రోఫీని అందుకున్నారని పాఠశాల చైర్మన్ రాధాకృష్ణ తెలిపారు. కరాటే క్రీడా పోటీల్లో పాల్గొన్న తమ పాఠశాల విద్యార్థులు 9 స్వర్ణ, 7 రజిత, 10 కాంస్య పథకాలను సొంత చేసుకున్నారని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చిన పథకాలను సాధించి పెట్టి పాఠశాల కీర్తి పథకాలను నలుదిశల వెద జల్లింపజేసిన విజేత విద్యార్థులను పాఠశాల చైర్మన్ రాధాకృష్ణ, కరస్పాండెంట్ శారద, ప్రధానోపాధ్యాయులు కార్తిక్‌రెడ్డి, అధ్యాపక బృందం ప్రశంసిస్తు, అభినందనలతో ముంచెత్తారు.

## నేత్రపర్వంగా గురు సిద్ధావదూతలవారి రథోత్సవం

-భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు
-భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయాలు

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


రథోత్సవం నిర్వహించిన దృశ్యం


ప్రత్యేక పూజలు నిర్వహించిన గురుసిద్ధావదూతల మూలవిరాట్

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలోవెలిసిన గురు సిద్ధావధూతలవారి రథోత్సవం స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మాఘశుద్ధ విదియ సోమవారం తెల్లవా రుజామున అత్యంత వైభవంగా జరిగింది. గత నెల 24వ తేది నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి జెండా ప్రతిష్టా పన, భగళాముఖీ అమ్మవారిపూజ, నంది కోలాటములతో గంగనీటి ఊరేగిం పు, ఆలూరు గురుసిద్దేశ్వరసా ్వముల వారి జీవ సమాధి నుండి తీర్థమును తీసుకొచ్చిన అనంతరం సోమవారం తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురుమహాలింగప్పస్వామివారు ఆధ్వర్యంలో భవిశత్తునుతెలిపే కార్ణీకంచెప్పే కార్యక్రమం జరిగింది. ఈ యేడాది కొన్నిచోట్ల అతివృష్టి,కొన్నిచోట్ల అనావృష్టిఉంటుందని, దైవసేవదేశానికి ఎంతో అవసర మని, పాలకులకు కొన్నిచోట్ల ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతాయన్నా రు. మనుషులకు రోగాల బాధలు, పైర్లకు పురుగులు తెగుళ్ల బాధలు ఉంటాయన్నారు. రైతులకు 60 సంవత్సరం పంట వారివారి అదృష్టం కొద్ది పండుతుందన్నారు. నల్లరేగడి భూముల్లో పంటలు బాగుంటాయని, ఎర్రనేల ల్లో ముందుపంట బాగుంటుందని రైతులు పండింటిన పంటలకు గిట్టుబాటు ధర లభిస్తుందని కార్ణీకం చెప్పారు. అనంతరం భగళాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. గ్రామంలోని ప్రతిఇంటినుండి మేళతాళాలు, దప్పువాయిద్యాల నడుమభక్తులుబోనాలను ఊరేగింపుగాతీసుకొచ్చి స్వామివా రికి సమర్పించి ప్రత్యేకపూజలుజరిపారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ రామాంజినేయులు, ఎంపీపీయం.యం.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రోగుల వైద్యం పట్ల అలసత్వం వద్దు...

ప్రభుత్వాసుపత్రిలో రోగుల సమస్యల పట్ల పరిష్కారం ముద్దు... - సిపిఎం పార్టీ

గుంతకల్లు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త


ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రోగుల పాలిట దైవం వైద్యులు అన్న నానుడితో రోగుల సంపూర్ణ ఆరోగ్యం పట్ల వైద్యం అందించడంలో అలసత్వం వద్దు అని, గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న సమస్యల పట్ల సత్వర పరిష్కారమే ముద్దుగా వైద్యులు తమతమ విధులలో అప్రమత్తతతో కూడి తమ వంతు భాధ్యతల నిర్వహణగా చొరవ చూపాలని సిపిఎం పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. సోమవారం వారు గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యంతో పాటు ఆయా సౌకర్యాల పట్ల పరిశీలించి ఆసుపత్రి ప్రాంగణంలో ధర్నా చేపట్టి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రంను ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యాధికారి డాక్టర్ హరిప్రసాద్‌కు అందచేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ శ్రేణులు మాట్లాడుతూ రోగుల ఆరోగ్యం పట్ల వైద్యం అందించడంలో అప్రమత్తత అవశ్యంగా వైద్య ఆరోగ్య బృందం విధులు నిర్వహించాలన్నారు. ప్రధానంగా పట్టణంలో 100 పడకల ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వ రికార్డులలో నమోదుగా ఉంటూ ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా నూతన భవనాల నిర్మాణాలతో అత్యాధునీకరణగా కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా దాదాపు కోటిన్నర రూపాయలకు పైగా వ్యయం చేసిన వైనంలో స్పెషలిస్టు వైద్యాధికారుల నియామకం లేమిగా అరకొర వైద్యం అందించడంతో పలువురు రోగులు తమ కుటుంబాల పోషణ కష్టతరంగా ఉన్నా వారి అనారోగ్యం రీత్యా అప్పులభారంతో ఇతర ప్రాంతాలకు రెఫర్లుగా తరలివెళ్తున్న తీరు భాధాకరంగా ఉందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి కాకున్నా అరకొర సౌకర్యాలతో స్పెషలిస్టు వైద్య సిబ్బంది సేవల లేమిగా రోగుల పాలిట శాపంగా పరిణమించడం పట్టణ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న తీరుండటం శోచనీయమన్నారు. ప్రస్తుతం ఓవైపు భవనాలు మరమ్మత్తులు, మరోవైపు వైద్యసేవలుగా వైద్యుల విధుల నిర్వహిస్తున్న తీరులో శస్త్రచికిత్సల నిర్వహణ అందనిద్రాక్షలా మారిన వైనం దురదృష్టకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్వహణలో ఓవైపు వైద్యులు, మరోవైపు ఆరోగ్య సిబ్బంది సంఖ్యతో పాటు పరిశుభ్రతలు కూడా అంతంత మాత్రంగా ఉండటంలో పారిశుధ్య కార్మికుల సంఖ్యతో పాటు వివిద శాఖల సిబ్బంది అరకొరగా ఉండటం, త్రాగునీటి విషయంలో శుద్ధజల ప్లాంట్ నిర్వహణ సౌకర్యం కల్పనలో పూర్తి నిర్లక్ష్యంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ విధులలో వైద్యాధికారిగా ప్రస్తుతం వైఫల్యం దిశగా ఉండటం చాలా దయనీయకరమన్న తార్కాణంకు ఆసుపత్రి దౌర్భాగ్య దుస్థితికి అద్దం పడుతోందన్నారు. ఏదిఏమైనా ఆసుపత్రి నిర్వహణలో రోగుల పట్ల వారి వైద్యం అందించడంలోను, వారి సౌకర్యాల కల్పన పట్ల నిర్లక్ష్యంను వీడనాడి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ చూపాలని, లేనిపక్షంలో ప్రజల సమీకరణతో పెద్ద ఎత్తున ఉధ్యమాలుగా ఆంధోళన కార్యక్రమాలకు చేపట్టేందుకు తమ సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, సాకే నాగరాజు, వరాంతిప్రసాద్, జగ్గిలి రమేష్, నునీల్, రామునాయక్, నురేంద్ర, అబ్దుల్లా, మస్తాన్, ఖాదర్‌భాషా, మల్లికార్జున, మోహన్ తదితర పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

07ATP26_07ATP26.qxd 26-02-2024 PM 10:49 Page 1



# స్మశానవాటిక లేకుంటే..
# మృతదేహాలను ఎక్కడ ఖననం చేయాలి

-మృతదేహాన్ని తీసుకుని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేసేందుకు బయలుదేరిన వైనం

-వెల్లుట్ల గ్రామంలో స్మశానవాటిక ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం -అధికారుల చొరవతో మృతదేహానికి అంత్యక్రియలు



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఒ



ఇరువర్గాలతో మాట్లాడుతున్న ఆర్డీఒ

**పుట్లూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని వెల్లుట్ల గ్రామంలో స్మశానవాటిక స్థల వివాదం రోజు రోజుకు సమస్యగా ఏర్పడింది. గతంలో మృతదేహానికి అంత్యక్రియలు చేసే విషయంలో రెండు సామాజిక వర్గాల్లో వివాదాలు వచ్చాయి. అప్పటోల అధికారులు ఇరువర్గాలకు సర్దిచెప్పి అంత్యక్రియలు పూర్తి చేయించారు. వీటికి అధికారులు శాశ్వత పరిష్కారం చూపకుండా అశ్రద్ద చేయడంతో తిరిగి సోమవారం పరిస్థితి తారాస్థాయికి చేరింది. వివరాలు ఇలా వున్నాయి. వెల్లుట్ల గ్రామంలో తలారి ఆదెప్ప అనే వృద్ధుడు అనారోగ్య కారణంగా ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతదేహాన్ని అంత్యక్రియలు చేయడానికి గతంలో అంత్యక్రియలు చేసే ప్రదేశంలోకి వెళ్లడంతో మిద్దె నారాయణస్వామి అనే వ్యక్తి ఇక్కడ ఎవరైనా అంత్యక్రియలు చేయరాదని అడ్డుపడడంతో సమస్య తారాస్థాయికి చేరుకుంది. దీంతో తలారి ఆదెప్ప కటుంబసభ్యులు మృతదేహాన్ని తీసుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపేందుకు వెళుతుండగా అధికారుల చొరవతో తిరిగి వెల్లుట్ల గ్రామానికి తీసుకరావడం జరిగింది. విషయం తెలుసుకున్న సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాల వారితో మాట్లాడారు. కాగా ఆర్డీఒ గ్రంధి వెంకటేష్, స్థానిక రెవెన్యూ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దీంతో ఇరువర్గాల వారు ఎవరి వాదన వారు వినిపించారు. గ్రామంలో మృతదేహం ఖననం చేసే ప్రాంతం ఏఏ సర్వే నెంబర్లలో వున్నాయో సర్వే చేయించారు. అయితే ఆ స్థలం ప్రభుత్వ రికార్డులో రస్తా వుందని, వీటికి జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని ఇరువర్గాలకు చెప్పడం జరిగింది. గతంలో సమస్య జరిగనప్పుడే అధికారులు పరిష్కారం చేసి వుంటే తిరిగి సమస్య పునరావృతం కాకుండా వుండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ముందు ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మంచిచేసే వారిని ప్రజలే గెలిపిస్తారు

- కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్(పెద్దపప్పూరు), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మంచి చేసే వారిని ప్రజలే గెలిపిస్తారని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పెద్దపప్పూరు మండలం సోమనపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అవ్వ తాతలకు, లబ్దిదారులకు అందిన పథకాలను వివరిస్తూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే ఇంకా మేలు జరుగుతుందన్నారు. మరొక్కసారి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన గడపగడపకు వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, సమస్యలు వుంటే తెలిపాలని వాటిని నెరవేర్చే బాధ్యత వైసిపి ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

## రాయలచెరువులో యువకుడి అదృశ్యం

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి26, ప్రభాతవార్త**



అదృశ్యమైన ఆసిఫ్ రాజా

మండల పరిధిలోని రాయలచెరువుకు చెందిన హాజీబాష కుమారుడు ఆసిఫ్ రాజా అదృశ్యమైనట్లు సీఐ నాగార్జునరెడ్డి సోమవారం తెలిపారు. మదనపల్లిలో బీటెక్ చదువుతున్న 22 ఏళ్ల ఈ యువకుడు ఈ నెల 15వ తేదీ నుంచి కనిపించకుండా పోయినట్లు ఆయన పేర్కొన్నారు. బీటెక్‌లో కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అవడంతో శ్రద్ధగా చదువుకోమని మందలించడంతో 10 రోజులుగా కనిపించకుండా పోయాడని తండ్రి హాజీబాష చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు యాడికి పోలీసులకు సమాచారం అందించవలసిందిగా ఆయన కోరారు.

## చోరీ కేసులో ముద్దాయిలకు జైలుశిక్ష

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



చోరీకి పాల్పడిన ముద్దాయిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పట్టణంలోని సుగాలివీధి విజయనగర్‌కాలనీకి చెందిన రామకృష్ణనాయక్ అనే వ్యక్తి ఇంటిలో గత ఏడాది నవంబర్‌లో చోరీ చేసి 30 తులాల వెండి, ఒక తులం బంగారం చోరీ చేసిన కేసులో ముద్దాయిలు యాడికి చెందిన జోగిరాజా, అనంతపురంకు చెందిన షేక్ఇబ్రహీంలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై నేరం రుజువు కావడంతో తాడిపత్రి జెఎఫ్‌సిఎం జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి వారికి 6 నెలల జైలుశిక్ష విధించినట్లు సిఐ తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సురేఖ వాదించారు.

## టీడీపీ నుండి వైసీపీలో 50 కుటుంబాలు

-కండువాకప్పి ఆహ్వానించిన వైఎస్సార్‌సీపీ యువనేత వై.ప్రణయ్‌రెడ్డి



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో వై.ప్రణయ్‌రెడ్డి

**ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండలం పందికుంట గ్రామానికి చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీను వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కలిస్తామని త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డిను అఖండ మెజార్టీతో గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా మండల పరిధిలోని నెరమెట్ల గ్రామానికి చెందిన ఇటీవల టీడీపీలో చేరిన కురుబ వన్నూరుస్వామి, మంగలి ఓబులేష్, చాకలి మల్లప్పలు గ్రామ సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో యువనేత వై.ప్రణయ్‌రెడ్డి సమక్షంలో తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అమర్నాథ్, సుంకన్న, సురేంద్రప్ప, ప్రభాకర్, రత్నశేఖర్, మృత్యుంజయ, రామాంజినేయులు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ కవచాలంకరణలో పరమేశ్వరుడు





శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారు పంచముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని నాగాభరణంతో పాటు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఆటో బోల్తా - ఉపాధ్యాయురాలికి గాయాలు

**విడపనకల్లు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



ఆటో బోల్తాపడిన దృశ్యం

ఉరవకొండ నుండి పాల్తూరుకు 7 మంది మహిళా ఉపాధ్యాయులతో వెళుతున్న ఆటో చాసిన్స్ విరిగి పోవడంతో వీరభద్రస్వామి గుడి వద్ద సోమవారం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు మహిళా ఉపాధ్యాయులు గాయపడ్డారు. ఇందులో కవిత అనే ఉపాధ్యాయు రాలి తలకు తీవ్రగాయమైంది, ఇతర ఉపాధ్యాయినిలు మీద పడడ ంతో వీరిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారు. కాసెప్పట్లో పాల్తూరు చేరుకుంటామనగా వారు ప్రయాణిస్తున్న ఆటో బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగక పోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## త్యాగరాజ మందిరం నిర్మాణానికి భూమిపూజ



కమ్యూనిటీహాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాయిబ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని హమాలీ కాలనీ ఎదురుగా నాయి బ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించతలపెట్టిన కమ్యూనిటీ హాల్ (త్యాగరాజ మందిరం) నిర్మాణానికి అట్టహాసంగా జరిగిన భూమిపూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ మీనుగ లలిత, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కాంత్ తదితరులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో యువనేత వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను ఎవరూ కులం పేరుతో దూషించకుండా జగన్ ప్రభుత్వం ప్రత్యేక జీఓను తీసుకొచ్చి ఆత్మగౌరవాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా యువనేత వై.ప్రణయ్‌రెడ్డిను నాయి బ్రాహ్మణులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయిలకు జైలుశిక్ష

**యాడికి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని కూర్మాజీపేట గ్రామంలో గత ఏడాది నవంబర్‌లో పట్టపగలు తాళం వేసిన శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంటిలో 5 తులాల బంగారం దొంగతనం చేసిన కేసులో ముద్దాయిలు యాడికికి చెందిన జోగిరాజా, అనంతపురం నగరానికి చెందిన షేక్ఇబ్రహీంలను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నట్లు సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. వీరిపై నేరం రుజువైనందున తాడిపత్రి జెఎఫ్‌సిఎం చంద్రశేఖర్‌రెడ్డి 6 నెలల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన యాడికి పోలీసు సిబ్బందిని ఎస్‌పి అను బ్రాజన్ అభినందించారు.

## ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కందికుంట



నిర్వహకులను అభినందిస్తున్న కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

పట్టణంలోని రాయచోటి రోడ్డులో బత్తలఫ్యామిలీ నిర్మించిన నూతన చంద్రహాస్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు

- కందికుంట యశోధ దేవి



ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి

**కదిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి మంచి భశిష్యత్తు ఉంటుందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కందికుంట యశోధ దేవి తెలిపారు. సోమవారం పట్టణంలోని 17వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంకు చెందిన కరపత్రాలను అందజేశారు. వచ్చే ఎన్నికల్లో తమ గెలుపుకు కృషిచేయాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు పర్చి అన్ని వర్గాల ప్రజలకు న్యాయంచేసే విధంగా చంద్రబాబునాయుడు చొరవ తీసుకున్నారన్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల 1500, ఫ్రీ బస్సు సౌకర్యం, ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు అందజేస్తామన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతన్నకు ఏడాదికి 20 వేల రూపాయలు అందజేస్తూ అన్ని రకాలుగా తోడ్పాటు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తె లిపారు. బిసిలకు బిసి రక్షణ చట్టం తీసుకొస్తారని, అధికారంలో ఉన్న వైకాపా అన్ని వర్గాలపై దాడులకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ ఎ న్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీవారి ఆలయ ఉప ప్రధాన అర్చకులకు డాక్టరేట్




గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న అర్చకులు

**కదిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉప ప్రధానార్చకులు కుమార రాజాచార్యులకి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారు. కోల్‌కతాలో ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ ఓరియెంటేషన్ హెరిటేజ్ యూనివర్సిటీ 45వ వార్షిక ఇంటర్‌నేషనల్ సెమినార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని గౌరవ డాక్టరేట్‌ను పొందారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ యూనివర్సిటీల వైస్ చైర్మన్‌లు, సంస్కృత భాష పండితులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## కరాటే పోటీల్లో కదిరి విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో కరాటా మాస్టర్

**కదిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

కరాటా పోటీలలో కదిరి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చినట్లు కరాటే మాస్టర్ షాకీర్, తెలిపారు. హిందూపురంలో 25న నిర్వహించిన రెండవ ఇంటర్ స్కూల్ ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీలలో పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి పథకాలు సాధించినట్లు ఆయన తెలిపారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

- కదిరి-హిందూపురం రహదారిపై స్తంభించిన రాకపోకలు

**ఓబుళదేవరచెరువు, జనవరి 26, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌనిపల్లిలో శనివారం తాగునీటి కోసం రోడ్డెక్కి మహిళలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గ్రామస్తులు మాట్లాడుతూ...ఐదు నెలల క్రితం చేపట్టిన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తాగునీటి పైప్‌లైన్ పగిలిపోయిందన్నారు. విషయం రహదారి విస్తరణ అధికారులకు, పంచాయితీ పాలకులకు తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఆ రోజు నుండి ఇప్పటి వరకూ తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమీప వ్యవసాయ బోర్ల వద్ద నుండి కిలోమీటర్ల కొద్ది నడుచుకువెళ్లి మంచి నీటిని తెచ్చుకుంటూ అవసరాలు తీర్చుకుంటున్నామన్నారు. పట్టించుకునే నాథుడే లేకపోవడంతో కదిరి-హిందూపురం ప్రధాన రహదారిపై బైఠాయించామన్నారు. గంట పాటు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగి కిలీమీటర్ల కొద్ది వాహనాలు నిలిచిపోయాయి. క

ానిస్టేబుల్ వెంకటేష్, ఇతర రోడ్డు విస్తరణ కాంట్రాక్టర్ ఆందోళకారుల వద్దకు చేరుకుని మూడు రోజుల్లోగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. మహిళలకు మద్దతుగా టిడిపి నాయకులు ఆర్ఎంపి క్రిష్ణమూర్తి, శివనారాయణ, రాజగోపాల్, కర్ణగౌడ్, మావిటి రామక్రిష్ణ, శేఖర్‌శెట్టి, సీతారామయ్యశెట్టి, డిష్ రమణ, శ్రీనివాసులు, వెంకటనారాయణ, మనోహర్, అమర్నాథ్‌రెడ్డిలు రాస్తారోకోలో పాల్గొన్నారు.

## వైకాపా ఓడిపోవడం ఖాయం

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్



పార్టీలోకి చేరిన వారితో కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైకాపా ఘోరంగా ఓడిపోవడం ఖాయమని, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం తలుపుల మండలంలోని ఈదులకుంట పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నేతలు పెద్ద ఎత్తున కందికుంట సమక్షంలో చేరారు. పార్టీలోకి చేరిన వారిని సాదరంగా ఆహ్వానం పలికి కండువాలను కప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎన్నికల ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైకాపా ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి అన్ని వర్గాల ప్రజలను నిట్టనిలువునా ముంచేశారని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన లేకుండా పోతోందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన వైకాపా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ప్రారంభోత్సవంలో బిఎస్.మగ్బుల్ అహ్మద్



బిఎస్ మగ్బుల్‌కు స్వాగతం పలుకుతున్న నిర్వహకులు

**కదిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

పట్టణంలోని రాయచోటి రోడ్డులో బత్తల ఫ్యామిలీ నిర్వహిస్తున్న చంద్రహాస్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం వైఎస్ఆర్‌సిపి సమన్వయ కర్త బిఎస్ మగ్బుల్ అహ్మద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనకు నిర్వహకులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్ , వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో మౌళిక వసతుల మెరుగు..!

-సీసీ రోడ్డుకు భూమిపూజలో వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి



రోడ్డు పనులకు భూమిపూజలో పాల్గొన్న వై.ప్రణయ్‌రెడ్డి

**ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకివచ్చి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత గడిచిన 4 సంవత్సరాల 10 నెలల కాలంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 7 కోట్ల రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్లు, డ్రైనేజీలను నిర్మించి ఇతరత్రా మౌళిక వసతులను మెరుగుపర్చడం జరిగిందని వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 1వ వార్డు జెడ్పీ బాలికోన్నత పాఠశాల ముందు నుండి సూఫీ శర్మస్‌వలి జెండాకట్ట వరకు మేజర్ గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు 4 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించతలపెట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణానికి సోమవారం ఉదయం ఆయన ముఖ్య అతిధిగా హాజరైన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అంతకు ముందు ఆయన జెండాకట్టవద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా ఆయన్ను నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, వార్డు సభ్యుడు పి.శర్మస్, వక్ఫ్‌బోర్డు సభ్యుడు జి.యం.ఎస్.మీరాన్‌బాషా, మండల కోఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, వైసీపీ పట్టణ కన్వీనర్ ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి బిరదేపల్లి రాజేష్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, నాయకులు ధన్‌రాజ్, పామిడి జాకీర్, జి.యం.ఎస్.షాకీర్, కపత్రాళ్ల బషీర్, పామిడి నూర్, బెలగల్ షమ్మ, ఆయ్యర్ దాదు, జెండా జిలాన్, యూసుఫ్, శిలార్ శర్మస్, గంగవరం శర్మస్, బేల్దార్ శర్మస్, ముల్లా శర్మస్, శీన, బెస్తరవి, రామన్న, జోగి భీమన్న, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వారిని పరామర్శించిన టీడీపీ నాయకులు



అనంతపురం ఆసుపత్రిలో గాయపడిన వారిని పరామర్శిస్తున్న టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ తదితరులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణ శివార్లలో బెలెరో పికప్ వాహనం బోల్తాపడగా తీవ్రంగా గాయపడి అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ తదితరులు సోమవారం మధ్యాన్నం పరామర్శించారు. ఉదయం ఉరవకొండలో గాయపడిన వారిని పరామర్శించిన ఆయన అనంతరం మండల నాయకులతో కలిసి అనంతపురం చేరుకొని తీవ్రంగా గాయపడ్డవారిని పరామర్శించారు. ఈ సందర్భంగా నూతేటి వెంకటేష్ మాట్లాడుతూ ఘటనపై ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆరాతీసి గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూడాలని సూచించారన్నారు. గాయపడిన వారందరికీ మెరుగైన వైద్యం అందేలా చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు దస్తగిరి, శర్మస్, మనోజ్, రాజేష్, గుర్రప్ప, రామస్వామి, సుదీప్ తదితరులు ఉన్నారు.

# సిరీస్ స్వీప్‌చేసిన టీమిండియా



## 192 పరుగుల టార్గెట్ ఛేదించి 3-1తో ఐదు టెస్టుల సిరీస్

**రాంచి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా కైవసంచేసుకుంది. నాలుగో టెస్టులో 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యం ఛేదించింది. విజయానికి మరో 70 పరుగులు అవసరమైన దశలో ఐదు వికెట్లు కోల్పోయిన భారత్‌ను శుభ్‌మన్‌గిల్, ధ్రువ్‌జురెల్‌ను ఆదుకున్నారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టుకు విజయం అందించారు. దీనితో ఐదు మ్యాచ్‌లు సిరీస్‌లో భారత్ నాలుగు మ్యాచ్‌లు ముగిసేస రికి 3-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి మ్యాచ్‌లో భారత్ గెలిచినా, ఓడినా, డ్రాచేసుకున్నా సిరీస్ వశమైనట్లే. నాలుగో టెస్టులో బాధ్యతాయుతంగా ఆడిజట్టు విజయంలో కీలకపాత్రపోషించినయ ఉపవ ఆటగాడు వికెట్‌కీపర్‌ధ్రువ్ జురేల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఓవర్‌నైట్ స్కోరు 40 తో నాలుగోరోజు ఆటప్రారంభించిన టీమిండియా ఒకదశలో 84/0తో నిలిచింది. స్వల్ప వ్యవధిలో రోహిత్‌శర్మ 55, యశస్విజైస్వాల్ 37, రజత్‌పటీదార్, రవీంద్రజడేజా నాలుగు, సర్ఫరాజ్‌ఖాన్‌లు పరుగులే లేకుండా ఔట్ కావడంతో 120 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. స్పెషలిస్టు బ్యాటర్లు శుభ్‌మన్‌గిల్; ధ్రువ్ జురెల్‌లు మాత్రమే ఉన్నారు.

దీనితో వీరిద్దరిన ఔట్‌చేసి మ్యాచ్ లాగేయాలని ఇంగ్లండ్ చూసింది. కానీ ఇంగ్లండ్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. అభేధ్యమైన ఆరవ వికెట్‌కు 72 పరుగులుజోడించిన ఈ యంగ్ బ్యాటర్లు టీమిండియాకు సిరీస్ విజయాన్ని అందించారు. శుభ్‌మన్‌గిల్ 52, ధ్రువ్‌ఝురెల్ 39పరుగులతోనాటౌట్‌లు గా నిలిచారు. సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టుమార్చి ఏడునుంచి ధర్మశాల వేదికగా జరుగుతుంది. ఇప్పటికే సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది. దీనితో ఆమ్యాచ్‌ఫలితంతో సంబంధంలేకుండా సిరీస్‌ను టీమిండియా దక్కించుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్‌ఖ్స 353 ఆలౌట్, భారత్ తొలి ఇన్నింగ్స్ 307 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 145కే ఆలౌట్‌కాగా భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు నష్టానికి 192 పరుగులచేసి టార్గెట్‌ఛేదించి సిరీస్ గెలిచింది.



## అంచనాలను మించిన యువ ఆటగాళ్లు

-రోహిత్

**రాంచి:** యువ ఆటగాళ్లతోకూడిన టీమిండియా టెస్టు సిరీస్‌లో అదరగొట్టింది. దూకుడుమీదున్న ఇంగ్లండ్‌ను నేలకు దించి వరుసవిజయాలు సాధించింది. యశస్విజైస్వాల్ సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్ వంటి యంగ్‌ప్లేయర్లు అంచనాలకు మించి రాణించారు. నాలుగో టెస్టు విజయం అనంతరం రోహిత్‌శర్మ జట్టుకూర్పుగురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. సీనియర్లు తిరిగి వచ్చినా జట్టు కూర్పుపరంగా ఒత్తిడికి లోనుకాబోమని రోహిత్ అన్నాడు. కఠినమైన టెస్టు సిరీస్‌లో మాప్రదర్శనపట్ల సంతృప్తిగా ఉన్నామని మాకుర్రాళ్ల సత్తా చాటారని, ఇంగ్లండ్‌నుంచి ఎదురైన సవాళ్లను తట్టుకుని గెలవడం చాలా సంతోషంగా ఉందని, మేం ఎలా ఆడాలని అనుకున్నామో అలాగే ఆడామని, కొత్తగా జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు అంచనాలకు మించి రాణించారని, కోచ్‌రాహుల్‌ద్రవిడ్ చేసిందొకటే వాళ్లకు స్వేచ్ఛనిచ్చి వాళ్ల ఆట వాళ్లను ఆడనిచ్చాం. వారు ఒత్తిడికి గురి కాకుండాచూసుకోవడమే మా బాధ్యత అనుకున్నానని రోహిత్ అన్నాడు. ధ్రువ్ జురేల్ ఈమ్యాచ్‌ను మావైపు తిప్పాడన్నాడు. గిల్ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని యశస్వి అంచనాలకు మించి రాణించాడని రోహిత్ అన్నాడు. యువ ఆటగాళ్లతో టీమిండియా నిండిపోయింది. కోహ్లీ సహా ఇతర సీనియర్లు వచ్చినా మాకేం ఇబ్బందిలేదు. జట్టులో మార్పుల గురించి మాపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగానిర్ణయాలు తీసుకుంటామని చివరి మ్యాచ్‌లో కూడా ఇదే ఉత్సాహంతో బరిలోకి దిగుతామని రోహిత్‌అన్నాడు.

## థాంక్యూ రోహిత్ భయ్యా.. రాహుల్‌సర్!

-ధ్రువ్‌జురేల్ భావోద్వేగం

**రాంచి:** ఇంగ్లండ్‌తోజ రిగిన టెస్టుసిరీస్‌లో రాంచి టెస్టులో ధ్రువ్‌జురేల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనపై నమ్మకం ఉంచినందుకు కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌లకు ధన్యవాదాలు తెలిపాడు. ఇంగ్లండ్‌తోమూడో టెస్టు సందర్భంగా రాజ్‌కోట్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. వికెట్‌కీపర్ బ్యాటర్‌గా తుదిజట్టులో చోటు దక్కించుకున్న యూపీ ఆటగాడు అరంగేట్రంలోనే



పర్వాలేదనిపించాడు. రాజ్‌కోట్‌లో కీపింగ్ నైపుణ్యంతోపాటు బ్యాటింగ్ మెరుపులనూ చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులతో మెరిసి రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ అవసరమే లేకుండా సహచరులు జట్టును గెలిపించారు. అర్ధశతకానికి నాలుగుపరుగుల దూరంలోనిలిచిన ధ్రువ్ నాలుగో టెస్టులోమాత్రం అద్భుతప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగులుసాధించాడు. సెంచరీ చేజారినా అంతకంటే గొప్ప ఇన్నింగ్సే ఆడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్ 52 నాటౌట్‌తోకలిసి జట్టుకు విజయం తెచ్చాడు. 39 పరుగులతో అజేయంగా నిలిచాడు. తద్వారా టీమిండియాను గెలిపించి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఆవార్డు అందుకున్నాడు. ఈసందర్భంగా ఎక్స్ వేదికగా ఆనందం పంచుకుంటూ రోహిత్‌భయ్యా, రాహుల్‌సర్ ఈ కుర్రాడిని నమ్మినందుకు మీకు ధననయవాదాలు అంటూ వాళ్లిద్దరినీ ఆత్మీయంగా ఆలింగనంచేసుకున్న ఫోటోలు పంచుకున్నాడు. ధ్రువ్ జురేల్ తండ్రి కార్గిల్‌యుద్ధంలో పాల్గొన్నారు.

## డబ్ల్యుటిసి రికార్డుల్లో మెరుగుపడిన భారత్



**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిన భారత్‌ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023'25 సీజన్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్‌ను సమీపించింది. భారత్‌స్థానంలో మార్పులు లేనప్పటికీ విజయాల శాతంలో మాత్రం వృద్ధినమోదయింది. ప్రస్తుతం భారత్‌రెండోస్థానంలో 64.58 శాతంతో కొనసాగుతోంది. ఈ టెస్టుకుముందు టీమిండియా విజయాలశాతం 59.52గా ఉండేది. పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 75శాతంతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 55, బంగ్లాదేశ్ 50, పాకిస్థాన్ 36.66శాతంతో తొలి ఐదుస్థానాల్లో నిలిచాయి. భారత్‌చేతిలో సిరీస్‌ను కోల్పోయిన ఇంగ్లండ్‌స్థానం మరింత పతనమైంది. ప్రస్తుతం 19.44శాతంతో ఎనిమిదోస్థానానికి పడిపోయింది. ఇక రాంచీ టెస్టులో భారత్ 200 కంటే తక్కువ స్కోరును ఛేదించి గెలవడం 30వ సారి. మొత్తం 33 మ్యాచ్‌ల్లోమూడింటిని డ్రాచేసుకుంది. ఒక్క మ్యాచ్‌ను కూడా కోల్పోలేదు. పదేళ్లలో స్వదేశం వేదికగా భారత్ 150ప్లస్ టార్గెట్‌ను ఛేదించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 2013లో ఢిల్లీలోజరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. భారత్ 0-1తేడాతో వెనకబడి సిరీస్‌ను సొంతంచేసుకోడం ఏడోసారి. ఇందులో ఇంగ్లండ్‌పై మూడు సిరీస్‌లు ఉండటం విశేషం. ఇక భారత్‌లో వరుసగా 17వ ద్వైపాక్షిక సిరీస్‌ను గెలుచుకుంది. బెన్‌స్టోక్స్ బ్రెండన్ మెక్‌కల్లమ్ నేతృత్వంలో తొలిసారి ఇంగ్లండ్ సిరీస్‌ను కోల్పోయింది. వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడమూ ఇదే మొదటిసారి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ అశ్విన్ 17 వికెట్లు తీసాడు. నాలుగోటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లప్రదర్శనచేసాడు. టెస్టుల్లో ఇలా అత్యధికసార్లు చేసిన బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. కుంబ్లేకూడా వికెట్లుతీసినా 132 టెస్టులపట్టాయి. స్వదేశంలో అత్యధిక వికెట్లుతీసిన బౌలర్‌గా అశ్విన్ 354, అనిల్‌కుంబ్లేను 350 వికెట్లపరంగా అధిగమించాడు.



## ప్రొఫెషనల్ క్రికెట్‌లోకి పాండ్యా రీఎంట్రీ!

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా నాలుగునెలల విరామం తర్వాత మళ్లీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు. ఐపిఎల్ 2024 ఆరంభానికి ముందు ఆతడు ముంబై వేదికగా జరుగుతున్న డివై పాటిల్ టి20 కప్ 2024లో రీఎంట్రీ ఇచ్చాడు. వన్డే వరల్డ్‌కప్‌లో పూణే వేదికగా బంగ్లాతోజరిగిన మ్యాచ్‌లో బౌలింగ్‌చేస్తూ కాలికి గాయమైన హార్ధిక్ కీలక సిరీస్‌లన్నింటికీ దూరం అయ్యాడు. ఎడమ కాలిమడమకు గాయం కావడంతో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకున్న పాండ్యా కొద్దిరోజులపాటు బరోడాలోని కిరణ్‌మోరే అకాడమీలో శిక్షణ తీసుకన్నాడు. అక్కడ అన్న కృనాల్ పాండ్య,ఇషాన్ కిషన్‌లతో కలిసిశిక్షణ పొందాడు. బెంగళూరులోని ఎన్సీలో చేరి రిషబ్ పంత్‌తోకలిసి వార్మప్ మ్యాచ్‌లు ఆడాడు. జాతీయ జట్టులోకి రావాలన్నా, ఐపిఎల్‌లు ఆడాలన్నా దేశవాళీలు తప్పనిసరి అని బిసిసిఐ ఆదేశించడంతో పాండ్యా డీవై పాటిల్ టి20 కంప్‌లో ఆడుతున్నాడు. ఈటోర్నీలో రిలయన్స్ వన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్ధిక్ పాండ్యా టీమ్‌లో తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, విష్ణువినోద్‌లు ఉన్నారు. వీళ్లంతా ఐపిఎల్‌లోముంబయి ఇండియన్స్‌కు ఆడేవారే. తొలిమ్యాచ్‌లో బిపిసిఎల్‌తో తలపడుతోంది.

## ఆంధ్ర క్రికెట్‌కు ఇకపై ఆడేది లేదు

-హనుమ విహారి



అమరావతి: ఆంధ్రక్రికెట్ జట్టుకు ఇక భవిష్యత్తులో ఆడబోనని క్రికెటర్ హనుమ విహారి స్పష్టంచేసాడు. క్రికెట్‌లో ఏపీ రాజకీయ నాయకుని జోక్యం ఉందని మనస్తాపం వ్యక్తంచేస్తూ ఇన్‌స్టాలో విహారిపోస్టుచేసాడు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట ఉండలేనని తెలిపాడు. రాజకీయ నేత కుమారడికోసం నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించారని, రంజీ మ్యాచ్ సందర్భంగా 17వ ఆటగాడిపై ఆటపరంగా అరిచాను. ఆతడు నాపై రాజకీయ నేత అయిన తన తండ్రికి చెప్పాడు. ఆయన నాపై చర్యలకోసం ఆంధ్రక్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడిచేసాడు. ఆ ఒత్తిడితోనే నన్ను కెప్టెన్సీ నుంచి తప్పించారు. వ్యక్తిగతంగా తాను ఎవ్వరినీ ఏమీ అనలేదని అన్నాడు. రంజీట్రోఫీలో టైటిల్‌కోసం మేం ఎంతోసపోరాడామని, ఆంధ్ర జట్టుతరపున మరో క్వార్టర్స్ ఓడిపోవడం చాలా బాధగా ఉందని, నేను చేసే ఈపోస్టుతో కొన్ని వాస్తవాలు మీకు చెపుతున్నానని హనుమ విహారి అన్నాడు. బెంగాల్‌తో ఆడిన ఫస్ట్‌మ్యాచ్‌కు నేనే కెప్టెన్‌గాఉన్నానని, మ్యాచ్‌సమయంలో తాను 17వ ఆటగాడిపై అరిచానని దానితో కోపంచెందిన ఆతడి తండ్రి ఎసిఎపై ఒత్తిడి తెచ్చాడని, అందువల్లనే ఎలాంటి తప్పులేకపోయినా కెప్టెన్సీ తొలగించారన్నాడు.

# వాణిజ్యం

## పేటీఎం షేర్ల ర్యాలీ


**ముంబై, ఫిబ్రవరి 26:** బ్యాంకింగ్ రెగ్యులేటరీ ఆర్‌బిఐ ఇటీవల తీసుకున్న కఠిన నిర్ణయాలు పేటిఎం కంపెనీని ఒక్కసారిగా పాతాళానికి పడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. అయితే సోమవారం పేటిఎం షేర్లు తిరిగి పుంజుకున్నాయి. దాదాపు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నెలకొంది. పేలవ ప్రదర్శన నుంచి పేలుడు పెరుగుదలకు ఒక వార్త కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి యుపిఐ చెల్లింపుల కోసం థర్డ్ పార్టీ అప్లికేషన్‌గా వ్యవహరించడానికి అనుమతించమని పేటిఎం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని అభ్యర్థించిన విషయం విదితమే. ఈ విషయంలో పేటిఎం అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్‌పిసిఐకి సూచించినట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. నిబంధనల ప్రకారం పేటిఎం యుపిఐ కోసం థర్డ్ పార్టీ యాప్‌గా పనిచేయవచ్చో లేదో పరిశీలించాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. పేటిఎం



పేమెంట్స్ యుపిఐ చెల్లింపుల కోసం పేటిఎం ఎన్‌పిసిఐ నుంచి అనుమతి పొంది నట్లయితే, అది వారికి గొప్ప ఉపశమనాన్నిచ్చే వార్త అవుతుంది. అయితే దీనికోసం వారు కొత్త బ్యాంకును గుర్తించాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో యుపిఐ చెల్లింపులు నిర్వహించేందు కు వీలుగా ఉన్న 4-5 బ్యాంకుల వివరాలను పేటిఎం ఎన్సీపిఐకిఅందించాలని రిజర్వ్‌బ్యాంకు వెల్లడించింది. ఈ వ్యవహారంలో పేటిఎం ఎన్‌పిసిఐ నిర్ణయం కోసం వేచి ఉంది. ఇది పేటిఎంకు అనుకూలంగా వస్తుందో లేదో చూడాలి. అయితే మొత్తానికి వార్త సానుకూలమైనది కావడంతో సోమవారం షేర్లు 5శాతం లాభంతో రూ.428.10 వద్ద మార్కెట్లో కొనసాగింది.

## చిప్‌తయారీ రంగానికి 21 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ సెమీ కండక్టర్ల తయారీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన విదేశీ కంపెనీలు ఇపుడిపుడే భారత్‌లో చిప్‌తయారీ కంపెనీల ఏర్పాటుకు సిద్ధం అవుతు న్నాయి. మొత్తంగాచూస్తే 21 బిలియన్ డాలర్ల సెమికండక్టర్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. వీటి లో ఇజ్రాయిల్‌కు చెందిన టవర్‌సెమికండక్టర్ యూనిట్ తొమ్మిది బిలియన్ డాలర్ల ప్లాంట్‌ను




ఏర్పాటుచేస్తోంది. టాటాగ్రూప్ 8 బిలియన్ చిఫ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్‌లోనే ఈరెండు ప్లాంట్లు వస్తున్నాయి. దేశీయ సామర్థ్యాలను పెంచుకుంటూ పోతుంటే ఇపుడు అమెరికా, జపాన్, చైనా దేశాలు ఈ సెమికండక్టర్ తయారీ రంగానికి ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నా యి. దీనితో ఇపుడు చిప్‌ల తయారీలో భారత్ గ్లోబల్ ఉత్పత్తిహబ్‌గా మారు తోంది. అంతర్జాతీయ చిప్ తయారీదారులు దేశంలోనికి ఎక్కువ మంది వస్తున్నారు. ఈరంగాన్ని తమ గ్రిప్‌లో ఉంచుకునేందుకుగాను ఎక్కువ పెట్టుబడులు కూడా పెడుతున్నారు. చిప్ తయారీ రంగంలో ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీలు రాయితీలు ఇస్తోంది. ఈ రంగంలో వచ్చి పెట్టుబడుల్లో సగం వరకూ ముందు ప్రభుత్వపరంగా భరిస్తుంది. ఇందుకోసం ప్రాథమికంగా పది బిలియన్ డాలర్ల బడ్జెట్‌ను కూడా కేటాయించింది. ప్రపంచంలోనే వర్ధమాన దేశంగా వర్ధిల్లుతూ అభివృద్ధి చెందిన దేశంగా వేగంగా ముందుకు పోతున్న భారత్ ఇపుడు ఈ రంగం పై ఎక్కువ ఫోకస్ పెంచింది. ఇందుకోసం ప్రోత్సాహకాలను కూడా భారీగా ఇస్తోంది. వేదాంత రిసోర్సెస్‌తో విదేశీ కంపెనీలు టైఅప్‌కు వస్తున్నాయి. తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ టెక్నాలజీగ్రూప్ భారత భాగస్వాములను అన్వేషి స్తోంది. చిప్ డిజైన్ టెక్నాలజీలో భారత్‌తో టైఅప్‌తోనే నడుస్తుందని అంచనా. యాపిల్ ఇంక్ కంపెనీ ఐఫోన్‌లలో ఎక్కువ పెట్టుబడులు పెట్టి ఎగుమతులు చేస్తోంది. సెమికండక్టర్ ఫండ్ అమెరికా మెమెరీ మేకర్‌మైనరకాన్ టెక్నాలజీ ఇంక్‌కు 2.75 బిలియన్ డాలర్లతో కూడిన అసెంబ్లీ టెస్టింగ్ కేంద్రం గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోంది.

## టాటా గ్రూప్ నుంచి మరో ఐపిఒ!

**ముంబై, ఫిబ్రవరి 26:** టాటాగ్రూప్ మరో ఐపిఒ కి సన్నద్ధమవుతున్నట్లు తెలిసిం ది. విద్యుత్తు వాహన తయారీ కంపెనీ 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్'ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోం ది. దీని ద్వారా 1-2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకి స్తూ ఒక సంస్థ వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపిఒ ఉండొచ్చని తెలిసింది. టాటా మోటార్స్‌కు అనుబంధంగా పని చేస్తున్న టిపిఇఎం దేశంలో అతి పెద్ద విద్యుత్తు వాహన తయారీ సంస్థగా కొనసాగుతోంది. నెక్సన్, టియాగో వంటి వాటిల్లో ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతానికి ప్రయాణికుల వాహన విభాగంలో దేశీయంగా ఈ కంపెనీదే 80 శాతం మార్కెట్ వాటా. 2023 జనవరిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ



టిపిజి నుంచి టిపిఇఎం ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించిందఇ. అప్పటికి కంపెనీ విలువ 9.5-10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే లక్ష్యంలో భాగంగా ఈ మొత్తం సమకూర్చుకుంది. 2023-24లో టాటా మోటార్స్ 53వేల విద్యుత్తు కార్లను విక్రయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష వాహనాల వరకు అమ్ముడవుతాయని అంచనా. 2024 జనవరిలో కంపెనీ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 69శాతం పుంజుకొని 6,979 యూనిట్లకు చేరాయి. వచ్చే 3-4 యేళ్లలో మొత్తం 10 విద్యుత్తు కార్లను తీసుకురావాలని యోచిస్తోంది. టాటా నెక్సాన్. ఎలక్ట్రిక్ కార్ల ధర ఇప్పుడు రూ.14.49 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. టియాగో ఎలక్ట్రిక్ వాహనాలు రూ.7.9 లక్షల నుంచి లభిస్తోంది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు తగ్గగా, టియాగోపై రూ.70వేల వరకు రాయితీ ఇస్తోంది. గత యేడాది టాటా టెక్ ఐపిఒకి వచ్చిన విషయం విదితమే. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ గ్రూప్ నుంచి వచ్చిన పబ్లిక్ ఇష్యూ ఇది. అంతా ఊహించినట్లుగానే దీనికి భారీ స్పందన లభించింది. రూ.3,042 కోట్లు సమీకరించేందుకు వచ్చిన ఈ ఇష్యూలో 4.5 కోట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 69.4 రెట్ల స్పందన లభించింది. ఒక్కో షేరు ఇష్యూ ధరను రూ.500గా నిర్ణయించగా, స్టాక్ ఎక్ఛేంజీల్లో రూ.1,200 దగ్గర లిస్టయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.